




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 173 ది. 11-09-2024 | విజయవాడ | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ. 1/-


## విజయవాడలో విరిగిపడిన కొండచరియలు.. ఒకరి మృతి

**విజయవాడ సెప్టెంబర్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడలో కొండచరియలు విరిగిపడ్డాయి. మాచవరం ప్రాంతంలోని జరిగిన ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా.. ఇద్దరికి గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే.. డేరంగుల వెంకటస్వామి వీధిలో జి.గోపికుమార్ అనే వ్యక్తి తన ఇంటి పక్కన కొండను ఆనుకుని ఉన్న చెట్టును నరికేందుకు నలుగురు కూలీలను మాట్లాడుకున్నారు. మంగళవారం ఉదయం చెట్టుకొమ్మలు నరుకుతున్న క్రమంలో బాగా తడిచిన కొండచరియలు విరిగి కూలీలపై పడ్డాయి. ఈ ప్రమాదంలో విజ్జాడ రాము (55) మృతిచెందగా.. కామయ్య, హుస్సేన్ గాయపడ్డాయి. మాచవరం పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు.

## ఒక దుర్మార్గమైన ఐదేళ్ల పాలన వలన

# నేడు ఈ కష్టాలు

- బుడమేరు ను నిర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వం
- బుడమేరు కట్ట అభివృద్ధి పనులను పరిశీలించిన ముఖ్యమంత్రి
- ఎవ్వరు కూడా అధైర్యపడవద్దని ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అండగా ఉంటుంది





(హఫీజ్ ఖాద్రి)

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 10(వార్తా ప్రభ ప్రతినిధి):–** గత ఐదేళ్లుగా రాష్ట్రంలో ఒక దుర్మార్గమైన ఐదేళ్ల పాలన వలన నేడు ఈ కష్టాలు ఏర్పడ్డాయని మండిపడ్డారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.కొండపల్లి శాంతి నగర్ – కవులూరు వెళ్ళే రహదారిలో బుడమేరు కట్ట పూడ్చివేత అనంతరం పనులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడు ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, యంపి కేశినేని శివనాథ్ లతో కలిసి పరిశీలించారు. జరుగుతున్న పనులు గురించి అధికారులతో అడిగి సమీక్ష నిర్వహించారు.ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ పనికిమాలిన మీడియా ను అడ్డుపెట్టుకుని చేసిన తప్పులు కప్పిపుచ్చుకునే ప్రయత్నాలు చేస్తున్నారు.నేరస్తులను ఎట్టిపరిస్థితుల్లో వదిలపెట్టే ప్రసక్తే లేదని తెలిపారు.బుడమేరు అభివృద్ధి గురించి గడిచిన ప్రభుత్వం ఏ మాత్రం కూడా పట్టించుకోలేదన్నారు.పకృతి కన్నెర చేయడం తో ఒకేసారి11.43 లక్షల క్యూసెక్కుల వరద వచ్చి ప్రజా జీవితం పూర్తిగా అతలాకుతలమైందని,ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు, స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ శ్రమించారని అభినందించారు.గడిచిన ఐదేళ్ల కాలంలో బడమేర మెత్తం కబ్జాలకు గురికావడం తో పాటు అక్రమ కట్టడాలు చెత్తా చెదారం పేరుకుపోవడం తో నేడు 6 లక్షల మంది జీవితాలు అతలాకుతలమైపోయాయి.వరదల్లో చిక్కుకున్న వారిని అదుకునేందుకు కేంద్ర హెూంశాఖ మంత్రి తో మాట్లాడి మరబోట్లు, యన్డీఆర్ యఫ్ సిబ్బంది, హెలికాప్టర్లు రప్పించి ప్రాణనష్టం జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.ఒక దుర్మార్గమైన ఐదేళ్ల పాలన వలన నేడు ఈ కష్టాలని తీవ్రంగా మండిపడ్డారు.రాత్రింబగళ్ళ పనిచేసి సాంకేతిక నిపుణులతో లెటెస్ట్ మెటీరియల్ ఉపయోగించి రాజమండ్రి నుంచి గజ ఈతగాళ్ళ ను రప్పించి వరద నీటిని అపివేశాం.ఇంత కష్టపడుతుంటే వైసిపీ వాళ్ళు దుర్మార్గమైన అలోచనతో బోట్లు పంపి కృష్ణానది లో వరదను అడ్డుకునే అలోచన చేశారు.దీని వలన ప్రకాశం బ్యారేజ్ కౌంటర్ వెయిట్ లు రెండు ఇరిగిపోయాయి.ఇది జాతి ద్రోహం గా పరిగణించాలి.ఒక ప్రాజెక్టును దెబ్బతీసే దుర్మార్గమైన అలచన చేశారు. దాని పరిధిలో లక్షల ఎకరాల సాగు ఉందనే అలోచన కూడా మరిచిపోయి తప్పులు చేస్తున్నారు.10రోజుల నుంచి విశ్రాంతి లేకుండా పనిచేస్తున్న వారికి పేరు పేరునా అభినందనలు.ఇంత పెద్ద విపత్తును అడ్డుకుని వరదలపై పోరాటం చేశాం. 7 వేల మంది కార్మికులతో ప్రజలకు సేవలందిస్తున్నాం.వరదల యద్ధం లో గెలిచాం కానీ నష్ట నివారణ చర్యలు చేయలేకపోయాం వరదలో నష్టపోయిన ప్రతి ఒక్కరిని అదుకునేందుకు చర్యలు తీసుకుంటున్నాం.ఎవ్వరు కూడా అధైర్యపడవద్దని ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అండగా ఉంటుందని మరోసారి వరద బాధితులకు ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు.

# దేశంలోనే తెలంగాణ యంగెస్ట్.. ది ఫ్యూచర్ స్టేట్

**హైదరాబాద్ సెప్టెంబర్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి)**: దేశంలోనే తెలంగాణ యంగెస్ట్ స్టేట్అని, మా రాష్ట్రాన్ని ది ఫ్యూచర్ స్టేట్గా పిలుస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజాభవన్లో జరిగిన 16వ ఆర్థిక సంఘం సమావేశంలో రేవంత్ మాట్లాడుతూ.. దేశంలోనే తెలంగాణ వేగంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని పేర్కొన్నారు. మన దేశాభివృద్ధిలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. బలమైన పునాదులు, చక్కటి ఆర్థిక వ్యవస్థ ఉన్నప్పటికీ ఆర్థికంగా తెలంగాణ అనేక సవాళ్లను ఎదుర్కొంటోందన్నారు. భారీ రుణ భారం తెలంగాణకు సవాల్గా మారిందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రుణ భారం రూ.6.85 లక్షల కోట్లకు చేరుకుందన్నారు. ఇందులో బడ్జెట్ రుణాలతో పాటు ఆఫ్–బడ్జెట్ రుణాలు ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత పదేళ్లలో మౌలిక ప్రాజెక్టులకు నిధుల సమీకరణకు ప్రభుత్వం భారీగా అప్పులు తీసుకుందని పేర్కొన్నారు. దీంతో ఇప్పుడు రాష్ట్ర ఆదాయంలో ఎక్కువ భాగం రుణాన్ని తిరిగి చెల్లించడానికే వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రుణాలు, వడ్డీ చెల్లింపులు సక్రమంగా నిర్వహించకపోతే రాష్ట్ర పురోగతిపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో రుణాల సమస్యను పరిష్కరించేందుకు మాకు తగిన సహాయం, మద్దతు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. రుణాన్ని రీ స్ట్రక్చర్ చేసే అవకాశం ఇవ్వాలని.. లేదా మాకు అదనపు ఆర్థిక సహాయాన్ని అందించాలని రేవంత్ పేర్కొన్నారు.



# శిథిలావస్థలో మండల పరిషత్ భవనం

బీటలు వారిన గోడలు

శ్లాబు నుంచి ఊడి పడుతున్న పెచ్చులు

ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని విధులు నిర్వహిస్తున్న సిబ్బంది



**జి.కొండూరు:సెప్టెంబర్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి)** పరిషత్ కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరుకుంది.గత కొంతకాలంగా గోడలు బీటలువారగా, శ్లాబులు పెచ్చులూడి పడుతున్నాయి. దీంతో కార్యాలయంలో పనిచేసే అధికారులు,సిబ్బంది ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని విధులు నిర్వహిస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా,జి.కొండూరు గ్రామంలో రెండు దశాబ్దాల క్రితం నిర్మించారు. 1999 లో భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి 2001లో భవన నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రారంభించారు. కేవలం 23 సంవత్సరాలకే భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. విచిత్రం ఏమిటంటే ఈ 23 సంవత్సరా లలోనే మండల పరిషత్ నిధులు కేటాయించి భవనానికి రెండు దఫాలు గా మరమ్మత్తులు కూడా చేశారు.ఈ మరమ్మత్తులలో భాగంగా ఎంపీపీ, ఎంపీడీవో గదులతో పాటు సమావేశ భవనాన్ని ఆధునిక వసతులతో అభివృద్ధి చేవట్టారు.ఐనప్పటికీ కార్యాలయ భవనం శ్లాబు నుంచి పెచ్చులు ఊడిపోతున్నాయి.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కార్యాలయం వరద ముంపుకు గురైంది.ఆ సమయం లో సిబ్బంది ఇబ్బందులు పడుతూ విధులు నిర్వహించారు.రికార్డులు, కంప్యూటర్ సిస్టమ్స్, టేబుల్స్ ఇతర విలువైన వస్తుసామాగ్రి తడిసి పాడైపో యాయి.ప్రస్తుతం భవనం పై అంతస్తులో ఉన్న సమావేశపు హాలు పూర్తిగా శిథిలా వస్థకు చేరుకుంది.శ్లాబు పెచ్చులు ఊడిపోతున్నాయి.గోడలు బీటలు వారి రంధ్రాలు ఏర్పడ్డాయి,శ్లాబు కింద ఉన్న కాంక్రీట్ బీమ్ కూడా బీటలువారి కుంగింది.సిబ్బంది గదిలో రావిచెట్టు వేర్లు కనిపిస్తున్నాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.ముఖ్యంగా భవనా నికి ఉన్న పెద్ద పోర్టుకో నాలుగు పిల్లర్లు కింద భాగం పూర్తిగా శిథిలమయ్యాయి. భవనం ఎప్పుడు కూలిపోతుందో కూడా తెలియని పరిస్థితి నెలకుంది.



**భవనం పునః నిర్మాణానికి ప్రపోజల్స్ పంపించాం –ఎంపిడివొ పి.అనురాధ**



మండల ప్రజా పరిషత్ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో నూతన భవనం పునఃనిర్మాణానికి స్థానిక శాసనసభ్యులు సూచనల మేరకు పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ వారికి ప్రపోజల్స్ పంపించడం జరిగిందని ఎంపిడివొ పి.అనురాధ తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు కార్యాలయం వరద ముంపుకు గురి కావడంతో భవనం పిల్లర్లు, పై శ్లాబు పెచ్చులు ఊడిపోతున్నాయని,గోడలు బీటలు వారాయన్నారు.కొద్దిపాటి వర్షానికే భవనానికి చెమ్మ వస్తుందని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నూతన భవన పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# వేట నిషేధ భృతి ప్రకటించాలి.-ఎమ్మెల్సీ జయమంగళ.



**మండవల్లి సెప్టెంబర్ 10 (వార్తా ప్రభ)** కైకలూరు, సెప్టెంబరు 10: గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు బుడమేరు నుండి భారీ ఎత్తున వరద వచ్చి కొల్లేరు గ్రామాలు ముంపుకు గురికావడంతో బాహ్య ప్రపంచంతో సంబంధం లేకుండా ఇబ్బంది పడుతున్న ముంపు గ్రామాలకు ఒక నెల రూ 10 వేలు వేట నిషేధ భృతి ప్రభుత్వం ప్రకటించాలని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని మణుగులూరు గ్రామం పెద్దగాడి నుండి పెనుమాకలంక గ్రామానికి మండవల్లి తాసిల్దార్, ఎండిఓ, ఎస్ఐలతో బోటు ప్రయాణం చేసి ముంపుకు గురైన ప్రాంతాలను జయమంగళ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునిగిపోయిన ఇల్లే కాకుండా బాహ్య ప్రపంచంతో సంబంధం లేకుండా ఇబ్బంది పడుతున్న గ్రామస్తులందరికీ నిత్యవసర సరుకులు తక్షణమే అందజేయాలని డిమాండ్ చేశారు.

## బహిరంగ ప్రకటన

పెడన పట్టణం ఇంటి నెం. 4-96-6 వీరభద్రపురంలో కాపురం ఉంటున్న శ్రీమతి నూరున్నీసా భర్త (లేటు) మహమ్మద్ ఇస్మాయిల్ అను నేను ఈ క్రింది షెడ్యూల్ దాఖలా ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంటు దస్తావేజు నెంబర్ 2373/2024 ది 10-9-2014 ను పోగొట్టుకున్నాను. సదరు విషయమై పెడన పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేసి వారినుంచి 10-9-2014 న సర్టిఫికెట్ పొంది ఉన్నాను. ప్రస్తుతం నా వద్ద సదరు దస్తవేజు నకలు మాత్రమే ఉన్నది. ఈ క్రింది షెడ్యూల్ దాఖలా ఆస్తికి సంబంధించిన క్రయ విక్రయాలపై అటంకాలు ఉన్నట్లయితే ఈ ప్రకటన వెలువడిన వారం రోజుల్లోపు ఈ క్రింది చిరునామాకు అభ్యంతరాలను తెలియజేయవలసిందిగా కోరుతున్నాము. ఎటువంటి అభ్యంతరాలు రాని యెడల రుణములు క్రయవిక్రయాలు జరుపుకునే హక్కు నాకు మాత్రమే ఉంటుందని తెలియజేసుకుంటున్నాను షెడ్యులు : కృష్ణాజిల్లా పెడన సబ్ రిజి స్ట్రార్ పెడన మున్సిపాలిటీ వీరభద్రపురం నందు గల సర్వే నెం. 287/4 లో నివేశన స్థలం 269.05 చ. గ. లు అందులోని ఇంటి నెం. 4-96-6 రు గల ఇంటితో సహా గల ఆస్థి కి హద్దులు : తూర్పు: చంద్రం గారి స్థలం దక్షిణం:కాసా చంద్రం గారి స్థలం పడమర: బళ్ళ కోట వెంకట సుబ్బారావు ఉత్తరం : మున్సిపల్ రోడ్డు.

**– శ్రీమతి నూరున్నీసా భర్త( లేటు) మహమ్మద్ ఇస్మాయిల్,**

**ఇంటి నెం. 4-96-6, వీరభద్రపురం, పెడన, కృష్ణాజిల్లా ఏపీ.**

**సెల్ నెం.9701990177.**

# రంగనాథ్ సార్...... భరత్ నగర్ నాలాపై నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోరా...?

- జిహెచ్ఎంసి అధికారులు సీజ్ చేసిన భవనం ను తిరిగి నిర్మిస్తున్న అక్రమ నిర్మాణదారుడు
- లక్షల రూపాయలు మామూలు తీసుకున్న మూసాపేట సర్కిల్ అధికారులు...? అందుకే కూలగొట్టడం లేదంటున్న స్థానికులు...!
- ఏసిపి స్థాయి అధికారి అండదండలతోనే నాలాపై నిర్మాణం కొనసాగుతుందంటున్న స్థానికులు...!

**కూకట్ పల్లి,సెప్టెంబర్10 (వార్తాప్రభ):**అనుమతులకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాన్ని నిర్మిస్తున్నారని జిహెచ్ఎంసి అధికారులు సీజ్ చేసిన బిల్డింగు ను తిరిగి సీజ్ కి సంబంధించిన ఫ్లెక్సీను,రిబ్బన్స్ ను తొలగించి గుట్టు చప్పుడు కాకుండా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణదారుడు. అధికారుల సలహాలు సూచనలతోనే అక్రమ నిర్మాణాన్ని నిర్మిస్తున్నాడని స్థానికులు వాపోతున్న వైనం. కిందిస్థాయి సిబ్బందితో మొదలుకొని కమిషనర్ వరకు మామూలు ముట్ట చెప్పినట్లు బాహటంగానే నిర్మాణదారుడు చెబుతున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు.లక్షల కొద్ది రూపాయలు అక్రమంగా తీసుకున్నారు కాబట్టే అక్రమ నిర్మాణం పై కన్నెత్తి చూడడం లేదని స్థానికులు తెలుపుతున్నారు. మూసాపేట సర్కిల్ పరిధిలోని భరత్ నగర్ కాలనీ ఇంటి నెంబర్ 12-10-92/2/2/1 యాజమాని స్థానికంగా ఉన్న నాలా బఫర్ జోన్ ను ఆక్రమించి భవనాన్ని గత కొద్ది రోజుల క్రితం మూసాపేట్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు జిహెచ్ఎంసి యాక్టివ్ ప్రకారం 1955 ప్రకారం. సెక్షన్461-ఏ ప్రకారం ఆగస్టు 9వ తేదీన సీజ్ చేసినట్లు ఆ బిల్డింగ్ కు ఏర్పాటు చేశారు.ప్రస్తుతం ఆ బ్యానర్ను పూర్తిగా తొలగించి భవనాన్ని పూర్తిగా వెలివేషన్ పూర్తి చేసి మమ అనిపించుకున్నట్లుగా బిల్డింగ్ పూర్తి చేశారు.అధికారులు ముందస్తుగా ఎవరికి కనిపించకుండా బయట పూర్తి చేసుకొని కలర్స్ వేసి లోన చేసుకోమన్నట్లు స్థానికుల ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏసీపీ స్థాయి అధికారి అండదండలు మెండుగా ఉండడం వలననే ఈ తతంగం పూర్తవుతున్నట్లు పేర్కొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చెరువులు, కుంటలు,నాళాలు బఫర్ జోన్లు, ఎఫ్,టి,ఎల్ వంటి స్థలాలు కబ్జాలు కాకుండా కాపాడాలని నూతనంగా హైడ్రా వంటి సంస్థను నెలకొల్పి కబ్జాలను నెల మట్టం చేస్తుంటే మూసాపేట సర్కిల్ టౌన్ పాన్ అధికారులకు మామూళ్ల మత్తు మునుగులోనే ఉన్నారని స్థానికులు వాపోతున్నారు.హైడ్రా అధికారి రంగనాథ్ భరత్ నగర్ నాలపై నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం పై కన్నేసి నిర్మాణానికి సపోర్ట్ చేస్తున్న అధికారులను ముందస్తుగా సస్పెండ్ చేసి అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.








# పిల్లలకు నైపుణ్యమైన భోజనం అందించాలి

## పిల్లలను భయపెడితే అందరి పైన ప్రభుత్వం చర్యలు తీసుకుంంటుంది

## మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవరావ్ దేశాయ్ హెచ్చరిక





**నందవరం సెప్టెంబర్ 10 వార్త ప్రభ** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం మండలం లో నందవరం లో ఉన్న కస్తూరిబా గాంధీ స్కూలును మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మాధవరావు దేశాయ్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయురాలను,విద్యార్థినీలను సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది.వంట రూమును,స్కూల్ ఆవరణను సందర్శించడం జరిగింది.ఆవరణలో మొలచిన చెట్లను తొలగించి గ్రౌండ్ శుభ్రంగా చేయిస్తానని మాట ఇవ్వడం జరిగింది.మంచినీటి సమస్య ఉంటే ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని తెలిపారు.వంటలోను శుభ్రత పాటించాలని వంట సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ మాధవ దేశాయ్, ప్రిన్సిపాల్ సైలజ, చైర్మన్ భీమన్న, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# కొలన్ హనుమంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 10 (వార్తాప్రభ)** : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం పరిధిలోని శ్రీరామ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ బి.ఆర్.ఎస్ పార్టీ ప్రెసిడెంట్ మరియాదా మహేష్ ,వైస్ ప్రెసిడెంట్ ఎండి అహ్మద్, క్యాషియర్ ఎస్కె ఖాజా, అడ్వైజర్ రమేష్ గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. ఈ కార్యక్రమంలో 125 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి .లాయక్, అజయ్, గఫ్ఫార్, సయెద్ .షబీర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయండి

## జోనల్ కమిషనర్ కు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి వినతి



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 10 (వార్తాప్రభ)**:శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కొరకు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి తో సమావేశమై గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్ రామ్ గుడా,నేతాజీ నగర్, గోపనపల్లీ,నల్లగండ్ల హుడా కాలనీలలో సీసీ రోడ్లు దెబ్బ తినడం వల్ల చిన్న పాటి వర్షానికి గుంతలలో నీరు నిలిచి స్థానిక ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఇంచుమించు 2 కోట్ల రూపాయల విలువైన నిర్మాణ వ్యయం ప్రపోజల్స్ ను మంజూరు చేయమని కోరారు. దీనికి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, సీనియర్ నాయకులు రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు బోజన ఏర్పాట్లు చేసిన పారిశ్రామిక వేత్త కొల్లి వెంకట ధనుంజయ



**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 10(వార్తాప్రభ)**బుడమేరు ముంపుకు గురైన ఓగిరాల, రంగయ్య అప్పారావు పేటరామన్నగూడెం చుట్టు పక్కల గ్రామాల్లోని వరద బాధితులకు బాపులపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ లో ప్రభుత్వం పునరావాస కేంద్రం ఏర్పాటు చేసింది. ఈ శిబిరం లో 300 మందికి ప్రభుత్వం పునరావాసం కల్పించింది. ఈ శిబిరంలో ఉన్న బాధితులకు ఆరుగొలను గ్రామానికి చెందిన పారిశ్రామిక వేత్త కొల్లి వెంకట ధనుంజయ బోజన ఏర్పాట్లు చేశారు. ఉదయం టిఫిన్ దగ్గర నుండి మధ్యాహ్నం భోజనం వరకు సాయంత్రం స్నాక్స్ దగ్గరనుండి రాత్రి భోజనం తో పాటు రెండుసార్లు టీ ఏర్పాటు కూడా చేశారు. వరద బాధితుల్లా కాకుండా ప్రేమతో వారికి విందు భోజనం అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మాజీ జెడ్ పి టి సి సభ్యులు సుంకర సుభాష్ చంద్రబోస్, బాపులపాడు ఉప సర్పంచ్ దుట్టా శివన్నారాయణ, ప్రవంతి ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్య ప్రసాద్, జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీవీ నాగేశ్వరరావు, టౌన్ పార్టీ అధ్యక్షుడు అట్లూరి శ్రీనివాస్ , సెక్రెటరీ గార్లపాటి రాజేశ్వరరావు, లయన్స్ గ్లోబల్ ప్రెసిడెంట్ తాడి రంగారావు, ఆర్య వైశ్య సంఘం నాయకులు పైడి సుధాకర్ , తవ్వా కుటుంబరావు, వి ఆర్ ఓ ఆర్నేపల్లి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# 30వ వార్డులో పూర్తయిన వరదనీరు పంపింగ్

పనులు.. డ్రైనేజీలో పూడికతీత పనులు..

ఎమ్మెల్యే వెనిగండ్ల, కమీషనర్ బాల సుబ్రహ్మణ్యం లకు వార్డు ప్రజల ధన్యావాదాలు..



**గుడివాడ :సెప్టెంబర్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక 30వ వార్డు –ధనియాల పేట లో వరద నీటి సమస్యను ఎమ్మెల్యే వెనుగండ్ల రాము గారి దృష్టికి తీసుకువెళ్లగా.. వెంటనే రాము గారు స్పందించి సంబంధిత మున్సిపల్ కమిషనర్ కు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని వార్డు అధ్యక్షులు మజ్జాడ నాగరాజులు పేర్కొన్నారు. గత ఆరు రోజులుగా పాత కాలనీలో రైల్వే ట్రాక్ వద్ద మరియు న్యూ కాలనీలో గత మూడు రోజులుగా మున్సిపల్ కమిషనర్ బాలసుబ్రమణ్యం మున్సిపల్ సిబ్బంది చేత ఆయిల్ ఇంజన్లు ఏర్పాటు చేసి వరద నీటిని చంద్రయ్ డ్రైనేజీలోకి పంపడం తో పాటు ఈరోజు జె.సి.బి ని ఏర్పాటు చేసి డ్రైనేజీ లో ఉన్న పూడికలను కూడా తీయించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకించి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మరియు మున్సిపల్ కమీషన్ బాల సుబ్రహ్మణ్యం లకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పార్టీ సీనియర్ నాయకులు రామధేని వేణుబాబు, వంగపండు ఆదినారాయణ, దత్తి రామారావు, దేవాది నాగేశ్వరావు, జనసేన పార్టీ వీర మహిళ శీతాల సుభాషిని, టెక్కలి నాగరాజు, మున్సిపల్ సిబ్బంది..రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి వ్యాఖ్యలను ఖండించిన యూట్యూబ్ జర్నలిస్టులు...

## విధివిధానాలు రూపొందించండంటూ సూచన



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 10 (వార్తాప్రభ)** : ఆ ట్యూబ్ ఈ ట్యూబ్ అంటూ యూట్యూబ్ జర్నలిస్టులను అవమాన పరుస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను యూట్యూబ్ జర్నలిస్టులు ఖండించారు. మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక పరిధిలో సూరారం లో యూ ట్యూబ్ జర్నలిస్టులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం అన్ని శాటిలైట్ చానల్ లు సైతం సోషల్ మీడియా కేంద్రంగా పని చేస్తున్నాయని, ఇలాంటి తరుణంలో యూట్యూబ్ జర్నలిస్టులను అవమాన పరుస్తూ ముఖ్యమంత్రి వ్యాఖ్యానించడం బాధాకరమని అన్నారు. ప్రముఖ ఛానెల్స్ లో పనిచేసిన జర్నలిస్టులే చాలా వరకు ఆయా యాజమాన్యాలతో ఇముడలేక స్వంతంగా యూట్యూబ్ ఛానెల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు ప్రజలకు క్షణాల్లో సమాచారం అందించడంలో యూట్యూబ్ ఛానల్ లు ముందున్నాయని వారు ఈ సందర్భంగా గుర్తుచేశారు. యూ ట్యూబ్ చానెల్ నిర్వాహకులు, జర్నలిస్టులు ఇప్పటివరకు ప్రభుత్వం నుండి ఎలాంటి లాభాపేక్ష ఆశించకుండా పనిచేసుకుంటూ వెళ్తున్నారని, ఒకవేళ ముఖ్యమంత్రి విధివిధానాలు రూపొందిస్తే యూట్యూబ్ జర్నలిస్టులకు మరింత మేలు చేసిన వారౌతారని వారు అన్నారు. గత ప్రభుత్వం కూలడానికి, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడటానికి సోషల్ మీడియా పాత్ర ఎంతకీలకమో ప్రతి ఒక్కరికి తెలుసని వారున్నారు. శాటిలైట్ ఛానల్స్ మించి యూట్యూబ్ ఛానల్ లు అత్యధిక ప్రేక్షకుల ఆదరణ పొందుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి వాస్తవాలు తెలుసుకుని యూ ట్యూబ్ జర్నలిస్టులకు సముచిత గౌరవం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూట్యూబ్ జర్నలిస్టులు గోగులపాటి కృష్ణమోహన్ (నా టీవి), దండుపాటి కోటేశ్వరరావు (ప్రజా గళం), పల్నాటి శివ (ఐవి34), శ్రీధర్ (న్యూస్ ఆన్ టీవి), విష్ణు చైతన్య (విసి మీడియా) తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంత కస్టమర్లకు బజాజ్ అలియంజ్ సహాయం

**నెల్లూరు,సెప్టెంబర్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి)**తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవలి వరదలు ప్రజల జీవితానికి, ఆస్తికి విస్తృత స్థాయిలో నష్టాన్ని కలిగించాయని, రెండు తెలుగు రాష్ట్రాల్లోని వరద ప్రభావితం వల్ల నష్టపోయిన తమ వినియోగదారులకు బజాజ్ అలియాంజ్ జనరల్ ఇన్సూరెన్స్ సత్వర సహాయాన్ని అందించనున్నట్టు సంస్థ ప్రకటించింది. ఈ మేరకు బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ ఈ క్లిష్ట సమయాల్లో తన కస్టమర్లు తిరిగి కోలుకోవడానికి సకాలంలో, సమర్థవంతమైన క్లెయిమ్ సెటిల్‌మెంట్లను అందించి వారి పట్ల తమ నిబద్ధతను తెలుపుతున్నట్టు సంస్థ ప్రతినిధి చెప్పారు. ఈ క్లిష్టమైన సమయాల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రజలకు బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ అండగా నిలుస్తుందన్నారు. ఈ విపత్తు వలన ప్రభావితమైన వారికి సాధ్యమైనంత సహకారాన్ని అందించడానికి కట్టుబడి ఉందన్నారు. బజాజ్ అలియంజ్‌తో పాటు ఇన్సూరెన్స్ పరిశ్రమ పౌరులకు, ప్రత్యేకించి సంక్షోభ సమయాల్లో, సేవలు అందించడానికి అంకితం అయిందన్నారు. కస్టమర్లకు సహాయం చేయడానికి, కంపెనీ వేగవంతమైన సమర్థవంతమైన మద్దతును అందించడానికి అనేక చర్యలను చేపట్టిందన్నారు. కస్టమర్ ప్రశ్నలకు సమాధానాలు అందించడానికి ఒక ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయబడిందన్నారు. అవాంతరాలు లేకుండా క్లెయిమ్ల ప్రక్రియను వేగవంతం చేయడానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయబడ్డాయన్నారు. కస్టమర్ సపోర్ట్ కోసం అత్యవసర టోల్-ఫ్రీ హెల్ప్‌లైన్ 1800 209 7072 ఏర్పాటు చేశామని, సులభమైన క్లెయిమ్ ప్రాసెసింగ్ సదుపాయాన్ని అందించేందుకు బజాజ్ అలియంజ్ తన కస్టమర్లకు షేర్ చేసిన ఎస్ఎంఎస్ అడ్వైజరీలో క్లెయిమ్ రిజిస్ట్రేషన్ లింకులు చేర్చబడ్డాయని చెప్పారు.

# వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వరద బాధితులకు కూరగాయల వితరణ



**గుడివాడ : సెప్టెంబర్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి)**వరద ముంపు తో ఇబ్బందులు పడుతున్న గుడివాడ రూరల్ మండలం వెూపద్రు మరియు పరిసర గ్రామ ప్రజలకు పద్మనాయక వెలమ సంక్షేమ సంఘం హైదరాబాద్ మరియు గుడివాడ వెలమ సంక్షేమ సంఘం లసంయుక్త ఆధ్వర్యంలో దాతల సహాయంతో ఒక ట్రాక్టర్ నిండుగా 20 టన్నుల పది రకాల కూరగాయలను నేటీ నుంచి ప్రజలకు పంపిణీ చేయుటకు గుడివాడ మార్కెట్ నుంచి పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెలమ సంక్షేమ సంఘ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ గోర్జీ సత్యనారాయణ, అధ్యక్షులు గంటా ఆనంద్, ప్రధాన కార్యదర్శి గులిపల్లి ప్రభాకర్ రావు, వర్రే శ్రీనివాసరావు, గేదల రమేష్, సబ్బాని రంగారావు, బూరాడ మధుసూదనరావు, రెడ్డి షణ్ముఖ, వంగపండు బ్రహ్మాజీ, బాబు, మూదేడ్ల శ్రీధర్, కునుకు మోహన్, యాంద్రపు కళ్యాణ్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎలాసి ఆఫ్ గుడివాడ ప్రగతి ఆధ్వర్యాన వెయ్యి మంది ముంపు బాధితులకు ఆహార పదార్థాలు..



**గుడివాడ :సెప్టెంబర్ 10 (వార్తా ప్రభ (ప్రతినిధి)** మంగళవారం లైన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ ప్రగతి సభ్యుల సహకారంతో ప్రగతి సభ్యులు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలుపుమేరకు స్థానిక ఏలూరు రోడ్ లోని ప్రజావేదక కార్యాలయం నుండి గుడివాడ, నందివాడ మండలం లోని ముంపెనకు గురైన గ్రామాలలో ఉన్న ప్రజలకు తమ వంతుగా 1000 మందికి ఆహార పదార్థాలు తయారు చేయించి మంగళవారం ఉదయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కామేపల్లి తులసిబాబు, పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు, డాక్టర్ భవానీశంకర్, ప్రగతి అధ్యక్షులు నల్లారి శేషగిరిరావు, సెక్రెటరీ అన్నే నవీన్, పూర్వాధ్యక్షులు సనక సుబ్బారావు, ఆర్ మురళీధర్ రావు, రామధేని వేణుబాబు, బొప్పన కోటేశ్వరరావు, మహంకాళీ వీర శేఖర్. దొడ్డి పైడేశ్వర్రావ్. కె.వి రమణ. జివస్ బాలకృష్ణ. వై రవీంద్రనాథ్, వై విజయభాస్కర్, పామర్తి కేశవరావు, సేలం శ్రీనివాసరావు. ఎన్. నీరజ. రెడ్డప్పారావు. మనోజ్ కుమార్ జైన్, మహావీర్ జైన్ తదితరులు పాల్గొన్నారు.








ముసునూరు మండలం, చింతలవల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి పార్ధసారధి పాఠశాలలో విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత గురించి అడిగి తెలుసు కుంటున్న చిత్రం **వార్తా ప్రభ, నూజివీడు**

# గొర్రెల కాపరుల సమస్యలు పరిష్కరిస్తాం...

## గొర్రెల నట్టల నివారణ మందు పంపిణీకి చర్యలు





**నూజివీడు,సెప్టెంబర్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి)**మండలంలోని గోగులంపాడు గ్రామంలో అటుగా వెళ్తున్న కాన్వాయిని ఆపి గొర్రెల కాపరులను పలకరిస్తూ వారి యొక్క యోగ క్షేమాలను రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో 3 వేల గొర్రెలు ఉన్నాయని గొర్రెల కాపరులు కె, శ్రీనివాసరావు, జె, గురునాథ్ రావు, సి,ఎచ్, వీరయ్య మంత్రి దృష్టికి తీసుకువస్తూ నట్టల వ్యాధి నివారణకు టీకాలు ఇప్పించి, తమను ఆర్థికంగా ఆదుకోవాలని కోరగా దీనిపై రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధి స్పందిస్తూ జిల్లా కలెక్టర్ కి, పశువర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ తో ఫోన్ మాట్లాడి గొర్రెల్లో నట్టల వ్యాధి నివారణకు అవసరమైన మందుల పంపిణీకి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గొర్రెల కాపరులను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని వారికి మంత్రి భరోసా ఇచ్చారు.

# శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో నాల్గో రోజుకు చేరుకున్న గణపతి నవరాత్రి మహోత్సవాలు..

## శ్రీ వీర గణపతి అలంకారంలో దర్శనమిచ్చిన స్వామివారు..



**గుడివాడ : సెప్టెంబర్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక మెయిన్ రోడ్డులోని శ్రీ విగ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న గణపతి నవరాత్రి మహోత్సవాలు నాల్గో రోజుకు చేరుకున్నాయి. ఈ క్రమంలో మంగళవారం శ్రీ వీర గణపతి అలంకారంలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాల 5వ రోజు బుధవారం శ్రీ పంచముఖ గణపతి అలంకారంలో స్వామి వారు భక్తులకు దర్శనమిస్తారని ఉత్సవ కమిటీ చైర్మన్ సాయన రాజేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శలంకాయల లీలా కుమారి, లోయ వాసు, వికృతి పోతురాజు, పంచమర్తి శ్రీనివాసరావు, ఎరికపాటి సుశీల, వీరమాచినేని శైలజ మరియు దేవస్థానం ఈ.ఓ వి.డి.డి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయు వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

■ పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**తొర్రూర్ సెప్టెంబర్ 10 (వార్తా ప్రభ)**వినాయక నవరాత్రి ఉత్సవాలను పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు సుఖశాంతులతో సుభిక్షంగా ఆయురారోగ్యాలతో పిల్ల పాపలతో, పాడిపంటలతో, చల్లగా ఉండాలని గణపతి దేవుణ్ణి వేడుకున్నారు. వినాయక దినోత్సవ వేడుకలను, పాలకుర్తి నియోజకవర్గం ప్రజలందరూ, శాంతియుత వాతావరణంలో, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు. భారీ వర్షాల కారణంగా ప్రజా జీవనానికి ఎలాంటి విఘాతం కలగకుండా అధికారులు, ఎప్పటికప్పుడు గ్రామాలను, పర్యవేక్షించాలని ఆమె సూచించారు.

# పేదల పక్షపాతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## –శాసనసభ్యులు అరికెపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 10 (వార్తాప్రభ)**:శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీ కి చెందిన యాదమ్మ కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా (సీఎంఆర్ఎఫ్–ఎల్ఓసి) ద్వారా మంజూరైన 2,50,000 /- రెండు లక్షల యాబై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన (సీఎంఆర్ఎఫ్- ఎల్ఓసి) మంజూరి పత్రాన్ని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరి అయినవని,అదేవిధంగా ప్రజా క్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని ఎమ్మెల్యే గాంధీ పునరుద్ఘాటించారు.అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని,అనారోగ్యంకు గురై ఆర్థిక స్తోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు,అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని..ఎమ్మెల్యే గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

# మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమం





**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 10 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి వెన్నెల గడ్డ లో గ్లాండ్ ఫార్మా లిమిటెడ్ మేనేజింగ్ ట్రస్ట్ వారి సహాయ సహకారాలతో 2 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన మండల పరిషద్ ప్రభుత్వ పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంగళవారం ముఖ్య అతిధిగా బీజేపీ 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి విచ్చేసి రిబ్బన్ కట్ చేసి మండల పరిషద్ ప్రభుత్వ పాఠశాల ను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు కోర్మిల్ల సంజీవ్ రెడ్డి,నార్లకంటి దుర్గయ్య,నార్లకంటి ప్రతాప్,కృష్ణ,బీరప్ప,బాల మల్లేష్,ఎశ్వంత్,మహేష్,శ్రావణ్ గౌడ్,సందీప్ గౌడ్,మహేష్ గౌడ్,మహేష్,శ్యామ్,శివ తదితరులు పాల్గొన్నారు.

# రేగు మాకు వాగు వరద ఉధృతంతో టేకులగూడెం జాతీయ రహదారి ఎన్‌హెచ్ 163 మునివేత .

**ములుగు సెప్టెంబర్ 10 (వార్తాప్రభ)**ములుగు జిల్లా పేరూరు సమీపంలో గల టేకులగూడెం వద్ద ఎన్‌హెచ్ 163 జాతీయ రహదారి మీదుగా రేగు మాకు వాగు గత కొన్ని రోజుల నుండి భారీ వర్షాల వల్ల వరద ఉధృతంగా ప్రవహిస్తున్నందున వాహనాల రాకపోకలను తాత్కాలికంగా నిలిపి వేస్తున్నట్లు ములుగు ఎస్పీ డాక్టర్ శబరిష్ తెలిపారు , హైదరాబాద్ వరంగల్ మీదుగా భూపాలపట్నం వెళ్లేవారు గూడెప్పాడ్ క్రాస్ వద్ద ఎడమకు తిరిగి భూపాలపల్లి మహదేవ్ పూర్ కాటారం మీదుగా భూపాలపట్నం చతిస్గడ్ వెళ్లవలసిందిగా వాహనదారులను కోరారు, ములుగు దగ్గరలో చేరుకున్న వారు జంగాలపల్లి వెంకటాపూర్ వెళ్తుర్లపల్లి భూపాలపల్లి మీదుగా భూపాలపట్నం చతిస్గడ్ వెళ్లవలసిందిగా ఎస్పీ అన్నారు

# నేతాజీ నగర్ లో ఘనంగా గణనాథుని పూజలు.

## – పాల్గొన్నబీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్




**హైదరాబాద్, సెప్టెంబర్ 10 (వార్తా ప్రభ (ప్రతినిధి)** గచ్చిబౌలి డివిజన్, నేతాజీ నగర్ కాలనీ యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి వైభవోపేతంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా గణనాథునికి ఘనంగా పూజలు అంకంరావు మేస్త్రి కుటుంబ సభ్యులు, శ్రీనివాస్ మేస్త్రీ కుటుంబ సభ్యులు, రవి మేస్త్రీ కుటుంబ సభ్యులు, వెంకటేష్ మేస్త్రీ కుటుంబ సభ్యులు మరియు కాలనీలో భక్తులు పెద్ద ఎత్తున పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని విఘ్నేశ్వర స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నేతాజీ కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ ముందుగా గణనాథుని నిష్ఠతో పూజా కార్యక్రమాలు నిర్వహించి, నిశ్చలమైన మనసుతో ఆ గణనాథుని నమస్కరించి సర్వజనులను సుఖ సంతోషాలతో హాయిగా జీవించాలని ఆ గణనాథుని ప్రార్థించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ వినాయకుని మనస్ఫూర్తిగా కొలుస్తూ తమకున్న పనులకు గల విఘ్నాలను తొలగించమని ఆ వినాయకుని ప్రార్థించి అందరూ చల్లగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో , అసోసియేషన్ సభ్యులు కే నరసింహ యాదవ్, ఉపాధ్యక్షులు రాయుడు, రవి నాయక్, సత్తెమ్మ, బుజ్జమ్మ, లాల్ రెడ్డి, మణికంఠ, యాదగిరి సాగర్, దయాకర్ సాగర్, సోమిరెడ్డి, యూత్ ప్రెసిడెంట్ డీజే భవన్, రాజు, లవణ చారి, బేరి చంద్రశేఖర్ యాదవ్, బేరి సాయికిరణ్ యాదవ్, అశోక్, సలీం, బాలరాజ్ సాగర్, మరియు కాలనీ పెద్దలు మహిళా సోదరులు యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని మహా గణనాథుని దర్శించుకున్నారు.

# ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి అభినందనల వెల్లువ,

**కూకట్ పల్లి, సెప్టెంబర్10(వార్తాప్రభ):**శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేకపూడి గాంధీ పి.ఏ.సి చైర్మన్ గా నియమితులైన



సందర్భంగా 121 డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లం నాయుడు, ఆవుల రాజు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి, ఎమ్మెల్యే గాంధీని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎల్లం నాయుడు మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందిన శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ లాంటి నాయకులకు ఇలాంటి పదవులు రావడం సంతోషకరం.రాబోవు కాలంలో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెన్నెల గడ్డ లో పర్యటించిన కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 10 (వార్తాప్రభ)**: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి వెన్నెలగడ్డ లో దూర్వాసన,గుర్రపు డెక్క, రోడ్డు సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు తెలియజేయడంతో బీజేపీ 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి మంగళవారం అక్కడికి వెళ్లి స్థానికులతో కలిసి పర్యటించి వారిని సమస్యల యొక్క వివరాలను అడిగి తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి,బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు కోర్మిల్ల సంజీవ్ రెడ్డి,నార్లకంటి దుర్గయ్య,నార్లకంటి ప్రతాప్,కృష్ణ,బీరప్ప,బాల మల్లేష్,ఎశ్వంత్,మహేష్,శ్రావణ్ గౌడ్,సందీప్ గౌడ్,మహేష్ గౌడ్,మహేష్,శ్యామ్,శివ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ 39 వర్ధంతి వేడుకలు.

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 10(వార్తాప్రభ)**గడీలకు పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా భూ విముక్తి పోరాటం సాగించిన యోధురాలు





వీరనారి చాకలి ఐలమ్మ అని పేర్కొన్నారు.మంగళవారం కూకట్ పల్లి, వివేకానంద నగర్, జగద్గిరిగుట్ట లో ఉన్న విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర రజక సంఘం నాయకులు వి.వెంకటయ్య ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతంగ పోరాటంలో ప్రముఖ భూమిక పోషించినటువంటి వీరవనిత చాకలి ఐలమ్మ దొరలను, రజాకారులను,ఎదుర్కొని పేదల భూములు కాపాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. అలాగే రజకులకు 45 సంవత్సరాలకే కాళ్ల ఎముకలు భుజాల ఎముకలు అరుగుతాయి కాబట్టి 50 సంవత్సరాలకే వారికి పింఛన్ ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టి.రాములు, రామచందర్,కురుమూర్తి,బసప్ప, భీమ్ సింగ్,రాజు,వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# వడ్డేపల్లి నివాసంలో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు

## ప్రత్యేక పూజలు చేసిన వడ్డేపల్లి రాజేశ్వరరావు కుటుంబ సభ్యులు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 10 (వార్తాప్రభ)** వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని వివేకానంద నగర్ లో గల వడ్డేపల్లి నివాసంలో యువ నాయకుడు వడ్డేపల్లి కార్తీక్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కూకట్పల్లి నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని వడ్డేపల్లి రాజేశ్వరరావు ఈ సందర్భంగా గణనాథుని వేడుకున్నారు.

వార్తా ప్రభ
హైదరాబాద్



# సింగభూపాలెం ప్రాజెక్టు పరిశీలించిన నాయకులు

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్ సింగభూపాలెం ప్రాజెక్టు పరిశీలించిన ఏ.ఐ.కె.ఎస జిల్లా రైతు సంఘం నాయకులు మండల సిపిఐ నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా కురుస్తున్న అధిక వర్షాల కారణంగా సింగభూపాలెం ప్రాజెక్టు ఆనకట్ట కుంగిందని అన్నారు. వెంటనే స్పందించి మరమ్మత్తులు చేపట్టాలని ఇరిగేషన్ మరియు వ్యవసాయ శాఖ అధికారులకు డిమాండ్ చేశారు. చర్యలు చేపట్టకపోతే పంట పొలాలు మునిగి రైతు నష్టపోతారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు తాళ్లూరు పాపారావు సి.పి. ఐ.మండల కార్యదర్శి భూక్యా దస్రు, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కుల రాములు , మండల సిపిఐ పార్టీ సంయుక్త కార్యదర్శి కుమారి విరహంమంతరావు, సి.పి.ఐ. ముఖ్య నాయకులు బొడ్డు కేశవరావు తాళ్లూరి ధర్మారావు, వీర్ల మల్లేష్, దుర్గ ప్రసాద్, దండు నాగేశ్వరరావు, స్థానిక సిపిఐ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీఏసీ చైర్మన్ గా శాసనసభ్యులు అరికపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 10 (వార్తాప్రభ)**:ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ (పి.ఏ.సి) గా శేరిలింగంపల్లి శాసన సభ్యులు అరెకపూడి గాంధీ ఎన్నికైనారు. ఈ సందర్భంగా అరికపూడి గాంధీని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా మాజీ కౌన్సిలర్లు రవీందర్ రావు,మోహన్ గౌడ్ మరియు సీనియర్ నాయకులు మిరియాల రాఘవరావు లు కలిసి శాలువా బొకేలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.

# కురుమ సంఘం అధ్యక్షులు గా నోముల ఉపేందర్



**అడ్డగూడూర్:సెప్టెంబర్ 10 (వార్త ప్రభ)**కురుమ సంఘం మర్రిగడ్డ బీరు మల్లప్ప అధ్యక్షునిగా నోముల ఉపేందర్ ను మంగళవారం అడ్డగూడూరు మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం కురుమ సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన నోముల ఉపేందర్ మాట్లాడుతూ.. కురుమ సంఘం కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, కురుమ సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు.నా ఎన్నికకు సహకరించిన కురుమ సంఘ సభ్యులకు పెద్దలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు . ఉపాధ్యక్షులుగా నాగులపల్లి లక్ష్మణ్, కార్యదర్శిగా బండి కొమురయ్య , సహాయ కార్యదర్శిగా ఆసర్ల బలరాములు, కోశాధికారిగా కంచర్ల చిన్న నరసయ్య లను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో నాగులపల్లి మల్లయ్య, నాగులపల్లి రమేష్, నాగులపల్లి నరసయ్య,నాగులపల్లి బీరప్ప, ఏనుగ బీరుమల్లు, బండి ఐలయ్య,బండి శ్రీశైలం,బండి యాదగిరి, ఆసర్ల మల్లు స్వామి, జోగు మల్లయ్య, చిన్న మహంకాళి, ఆసర్ల శ్రీనివాస్, ఆసర్ల యాదగిరి, ఆసర్ల మత్యగిరి, బండి మల్లయ్య,బండి మధు, బండి మహేష్, కురుమ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టి.పి.సి.సి. అధ్యక్షులు ను కలిసిన బండి మధు



**అడ్డగూడూర్: సెప్టెంబర్ 10 (వార్త ప్రభ)** సోమవారం రోజుననూతనంగా ఎన్నికైన టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను బండి మధు వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షులు బండి మధు మాట్లాడుతూ ఇలాంటివి ఇంకా ఎన్నో ఉన్నత పదవులు రావాలని అన్నారు.

# ఎడిటోరియల్

## లేటుగా వెళ్లిన లేటెస్టుగా వ్యవహరించిన పవన్ కల్యాణ్

సుద్దగడ్డ వరద ముంపు బారిన పడిన పేదల ఇళ్లను సందర్శించిన పవన్.. తాను బురదలో నడిచే వేళలో కాళ్లకు చెప్పులు వేసుకోకుండా నడవటం గమనార్హం. వెళ్లే విషయం కాస్త ఆలస్యం కావొచ్చు. కానీ.. ఒకసారి వెళ్లాలన్నది డిసైడ్ అయ్యాక మాత్రం వెనుకా ముందు ఆలోచించకుండా దూసుకెళ్లటం ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లో కొట్టొచ్చినట్లుగా కనిపిస్తుంది. వరద ప్రభావిత ప్రాంతాలకు వెళ్లటం.. బాధితులను పరామర్శించటం లాంటి కార్యక్రమాలకు తాను హాజరైతే.. సహాయక చర్యలకు ఆటంకం కలుగుతుందన్న వాదనను వినిపించే పవన్.. తాజాగా మాత్రం కాకినాడ జిల్లా వరద ముంపు ప్రాంతమైన గొల్లప్రోలులో పర్యటించారు. సుద్దగడ్డ వరద ముంపు బారిన పడిన పేదల ఇళ్లను సందర్శించిన పవన్.. తాను బురదలో నడిచే వేళలో కాళ్లకు చెప్పులు వేసుకోకుండా నడవటం గమనార్హం. సాధారణంగా వీఐపీలు.. అందునా డిప్యూటీ సీఎం స్థాయి హెూదాలో ఉన్న నేతలు కాళ్లకు బూట్లు ధరించి నడుస్తుంటారు. బురదలో నడవటానికి కాస్త సంకోచిస్తారు.కానీ.. పవన్ అలాంటివేమీ పట్టించుకోలేదు. కాళ్లకు ఎలాంటివి వేసుకోకుండా బురదలో నడుచుకుంటూ ముందుకు వెళ్లిపోయారు. కాలనీలోకి బోటులో వెళ్లే వేళలో.. సెక్యూరిటీ సిబ్బంది చెప్పగా.. లైఫ్ జాకెట్ ధరించిన పవన్.. అక్కడి నుంచి వరద నీటిలోనూ.. బురదమయంగా మారిన రహదారుల్లోనూ తిరిగి బాధితుల్ని పరామర్శించారు. వారు ఎదుర్కొంటున్న కష్టాల గురించి అడిగి తెలుసుకున్నారు. చాలామంది తెలిసి తెలియకో బుడమేరు పరీవాహక ప్రాంతాలను ఆక్రమించి ఉంటారని.. అది ఆక్రమణ స్థలం తెలీక కొనుగోలు చేసిన వారున్నట్లుగా వ్యాఖ్యానించారు. ఇలాంటి వారందరితో కూర్చొని మాట్లాడితే బాగుంటుందన్న ఆయన.. నదులు, వాగులు, ఇతర పరీవాహక ప్రాంతాల్లో కట్టడాలపై ప్రజల్లో చైతన్యం రావాలన్న పవన్.. "అనుకోకుండా వచ్చిన అకాల వర్షాలతో విజయవాడకు వరద పోటెత్తింది. దాని నుంచి కోలుకునేందుకు కొంత సమయం పడుతుంది. వరద బాధితుల్ని ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు రాత్రింబవళ్లు పని చేస్తున్నారు" అని వ్యాఖ్యానించారు.గత ప్రభుత్వం కొనుగోలు చేసిన పేదలకు పట్టాలిచ్చిన భూములపై ఆయన కీలక ఆరోపణలు చేశారు. వరద బాధిత ప్రాంతాల్లో పర్యటిస్తున్న వేళలో మాట్లాడిన ఆయన.. "జగనన్న కాలనీల పేరుతో గత ప్రభుత్వం చేసిన తప్పులకు ప్రజలు నష్టపోయారు.ఆ తప్పుల్ని కూటమి ప్రభుత్వం సరి చేయాలి. గొల్లప్రోలులో పేదల ఇళ్ల కాలనీ పేరుతో లోతట్టు ప్రాంతంలో నాడు 32 ఎకరాలు కొనుగోలు చేశారు. నాలుగు అడుగుల లోతులో ఉన్న ఈ ప్రాంతానికి మార్కెట్ ధర రూ.30 లక్షలు అయితే రూ.60 లక్షలు ఖర్చు చేసి కొనుగోలు చేశారు. ముంపు ప్రాంతాల్లో గత ప్రభుత్వం స్థలాలు ఇవ్వటం వల్లే పేదలు ఇబ్బంది పడుతున్నారు" అని పేర్కొన్నారు. మొత్తంగా తన తాజా పర్యటనతో వరద ప్రాంతాల్లోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని తెలుసుకోవటంతో పాటు.. తానుపరిష్కారం చూపుతానన్న భరోసాను ఇచ్చారు.

## ఈ విపత్తు సమయంలో సీఎం చంద్రబాబు కాకపోయి వుంటే పరిస్థితి మరోలా వుండేది

**– విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)**

**ఎంపి సహకారంతో కండ్రిక లో అన్నదాన కార్యక్రమం**

**విజయవాడ పశ్చిమ,సెప్టెంబర్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి)**ఈ విపత్తు సమయంలో ముఖ్యమంత్రి గా రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమం ఆలోచించే చంద్రబాబు నాయుడు కాకుండా మరోకరు వుండి వుంటే విజయవాడ నగరంతో పాటు నగరవాసుల



పరిస్థితి చాలా భయకరంగా తయారై వుండేదని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. ఈ విపత్తును ఎదుర్కోవటం ముఖ్య మంత్రి చంద్రబాబు వల్లే సాధ్యం అయిందని.. మరొకరి వల్ల సాధ్యం అయ్యేది కాదని తెలిపారు.వరద ముంపు ప్రాంతమైన 64వ డివిజన్ కండ్రిక సెంటర్ లో ఎంపి కేశినేని శివనాథ్ తన స్వంత నిధులతో సోమవారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయించారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, టిడిపి జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తో కలిసి ఎంపి కేశినేని శివనాథ్ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అన్నం వడ్డించారు. అనంతరం ఎంపి కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే జగన్ బురద రాజకీయాలు చేయటం మానుకోవాలని హితువు పలికారు. వరద బాధితులకి సాయం చేయటంలో ఎన్డీయే కార్యకర్తలు, నాయకులు వెనకడుగు వేయటం లేదన్నారు. కండ్రిక ప్రాంతంలో వరద బాధితుల సహాయక చర్యలను దగ్గర వుండి పర్యవేక్షిస్తున్న టిడిపి జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి ను అభినందించారు. మరో రెండు రోజుల్లో సాధారణ పరిస్థితులు నెలకొంటాయన్నారు. మంగళవారం నుంచి బాధితులకి అవసరమైన దుస్తులు, దుప్పట్లు ఎమ్మెల్యే బొండా ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షులు పంపిణీ చేస్తారని తెలిపారు. బాధితులందరికీ సాయం అందేవిధంగా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పర్చూరి ప్రసాద్, టిడిపి మహిళ నాయకురాలు పలగాని భాగ్యలక్ష్మీ, టిడిపి 64వ డివిజన్ అధ్యక్షుడు పరసా అశోక్ , కూరవరపు నాగరాజు, అంజి బాబుల తో పాటు 64వ డివిజన్ ఎన్డీయే నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థులకు పంటి పరీక్షలు

**చేజర్ల సెప్టెంబర్ 10 (వార్తాప్రభ)** మండలంలోని ఆదూరుపల్లిలో గల డాక్టర్




బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు డాక్టర్ రాధా బిడిఎస్ దంత వైద్యురాలు మంగళవారం పంటి సమస్యలు ఉన్న విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు. మరియు వారికి తగు సూచనలు సలహాలు దంత సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆదురుపల్లి బాలిక గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ బి శైలజ కుమారి మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సిహెచ్ఓ మంజుల ఎమ్ఎల్ హెచ్ పి కవిత ఏఎన్ఎం జబీనా ఆశా వర్కర్ కుమారి స్టాఫ్ నర్స్ ఎం. నాగరత్నమ్మ పాఠశాల సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## చెరువులకు పడిన గండ్లు పూడ్చండి

**-పి.వి.ఆంజనేయులు**



**మైలవరం:సెప్టెంబర్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి)**ఇటీవల కురిసిన భారీ వర్షాల తో చెరువులకు పడిన గండ్ల ను వెంటనే పూడ్చాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.వి.ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం నాయకులతో కలిసి మండలపరిధిలోని చంద్రాలలో మంతెన చెరువు (ఊర చెరువు),పంట పొలాలు పరిశీలించారు.అడ్డగోలుగా చెరువు కట్ట లకు ర్యాంపులు వేసి మట్టిని అక్రమంగా తరలించడం వల్లే చెరువు కట్టలు తేగాయని గ్రామానికి చెందిన కొంత మంది రైతులు సిపిఎం నాయకుల దృష్టికి తీసుకువచ్చారు.ఆంజనేయులు మాట్లాడుతూ చెరువు కట్టలకు గండ్లు పడటం వల్లనే ఒక్కసారిగా బుడమేరు కు వరదవచ్చివిజయవాడ,విజయవాడ రూరల్ మండలాలు వరద ముంపుకు గురయ్యాయని అన్నారు.అక్రమంగా చెరువు మట్టిని తరలిస్తున్న వారిపై కూడా చర్యలు తీసుకోవాలని,భవిష్యత్ లో బుడమేరు ద్వారా విజయవాడ మరొకసారి వరద ముంపుకు గురికాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని, బుడమేరు డైవర్షన్ కెనాల్ మరమ్మతులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.బుడమేరు నుంచి కొల్లేరు వరకు ఆక్రమణలను తొలగించి,ఆక్రమణ దారు లపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చెరువులకు గండ్లు పడి వరద మొత్తం పంట పొలాల్లోకి వెళ్ళటంతో రైతులు, కౌలు రైతులు ఆర్థికంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ క్రాప్ తో సంబంధం లేకుండా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని, కోరారు.బుడమేరు ముంపును జాతీయ విపత్తుగా ప్రకటించాలని రాజకీయాలతో సంబంధం లేకుండా అధికార, ప్రతిపక్షా లు కలిసి కేంద్రంపై ఒత్తిడి తెచ్చి రాష్ట్రా నికి రావలసిన నష్టపరిహారాన్ని సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రావూరి రమేష్ బాబు,పార్టీ నాయకులు రావుల సుబ్బారావు, చంద్రాల గ్రామస్తులు పాల్గొన్నారు.

## సంగం మండలంలో వైభవంగా గణేష్ నిమజ్జనోత్సవం

- గణేష్ నిమజ్జనం లో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా పర్యవేక్షిస్తున్న సీఐ వేమారెడ్డి
- శివాజీ సెంటర్ గణేష్ నిమజ్జనోత్సవం లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు





**సంగం, సెప్టెంబర్ 10 (వార్తప్రభ):** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా సంగం మండలంలోని గ్రామాల్లో అంగరంగవైభవంగా కొలువుదీరిన గణపయ్యలు. గణపయ్యలను ప్రత్యేకంగా అలంకరించిన భక్తులు. సంగం మండల కేంద్రంలో పలుప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేశుని బొమ్మలు, మండపాల అలంకారాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మూడు రోజులుగా పూజలు అందుకున్న గణపయ్య నిమజ్జనోత్సవం ఘనంగా నిర్వహించారు. శివాజీ సెంటర్లో ఏర్పాటు చేసిన గణేశుని నిమజ్జోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు అనంతరం శివాజీ సెంటర్ గణేష్ నిమజ్జోత్సవ కార్యక్రమంలో ఏర్పాటుచేసిన మహారాష్ట్ర బ్యాండ్ పార్టీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గణేష్ నిమజ్జనం చేసే సమయంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేయించి నిమజ్జన కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షిస్తున్న సంగం సిఐ వేమారెడ్డి మరియు పోలీస్ సిబ్బంది.

## సితార వద్ద కొండ ప్రాంతం మంచినీటి పైప్ లైన్లకు పూర్తయిన మరమ్మత్తులు

**పదిరోజులు తర్వాత కొండ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి మంచినీరు**



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 10: (వార్తా ప్రభ ప్రతినిధి)**రామరాజ్య నగర్ కబేళ రోడ్డు కొండ ప్రాంతానికి మంచి నీటిని సర ఫరా చేసే మంచినీటి పైప్ లైన్ మరమత్తు పనులు సోమవారం సాయంత్రంతో పూర్తి అయ్యి మంచినీటి సరఫరాను పునరుద్ధరించడంతో కొండ ప్రాంతాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. సితార, రామరాజ్య నగర్ కొండ ప్రాంతానికి మంచినీటిని సరఫరా చేసే మంచినీటి పైపులైను ఆరడుగుల మేర పగిలిపోవడంతో గత వారం రోజులుగా కొండ ప్రాంత ప్రజలకు మంచినీరు రాక తీవ్ర ఇబ్బందులు పడ్డారు.సితార థియేటర్ వద్ద మంచినీటి పైపులైను ఆరు అడుగుల మేర పగిలిపోవడంతో గత వారం రోజులుగా సితార, రాము క్వారీ, కబేలా సెంటర్ తదితర కొండ ప్రాంతాల ప్రజలకు మంచినీరు లేకపోయింది. దీనికి తోడు బుడమేరు వరదనీరు ఐదారు అడుగుల ఎత్తున కబేళ రోడ్డుపై ప్రవహించడంతో కార్పొరేషన్ సిబ్బందికి రోడ్డు అడుగున ఉన్న పైపులైను బాగు చేసేందుకు అవకాశం లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో ఆదివారం మధ్యాహ్నం నుంచి వరద నీరు తగ్గిన వెంటనే మున్సిపల్ కార్పొరేషన్ వాటర్ సెక్షన్ ఏఈ అహ్మద్ , మున్సిపల్ కాంట్రాక్టర్ గోవర్ధనరావు,వాటర్ సెక్షన్ వర్కర్ శివ, తదితరులు అహెూరాత్రులు కృషి చేసి పైప్ లైన్ కు మరమత్తు పనులు చేపట్టారు. సోమవారం సాయంత్రం కి మరమ్మత్తులు పూర్తయి కొండ ప్రాంత ప్రజలకు నీళ్లు వదలడంతో వేలాదిమంది కొండ ప్రాంత ప్రజలకు మంచినీరు అందుబాటులోకి వచ్చింది.

## పశ్చిమ లోని 47 వ,డివిజనులో వరద బాధితులకు నిత్యవసర కిట్ల పంపిణీ



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇస్కాన్ విజయవాడ, కార్గిల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సంయుక్త ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గం లోని కేఎల్ రావు నగర్ ప్రాంతంలో సోమవారం వరద బాధితులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరంగా జరుగుతున్నాయని ఇంటింటికి తిరిగి వాలంటీర్లు కూటమినేతల సహకారంతో బాధితులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని ఇస్కాన్ విజయవాడ ప్రభూజి రామ రాఘవ దాస్ తెలిపారు. గత ఎనిమిది రోజులుగా 20వేల భోజనం ప్యాకెట్లను ఆరు వేల పాల ప్యాకెట్లను పంపిణీ చేసామన్నారు. బాధితులకు రైస్, కందిపప్పు, గోధుమపిండి, షుగర్, తదితర నిత్యావసరాలను అందించారు. సేవా కార్యక్రమంలో కార్గిల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నూజివీడు మేనేజర్ ఎమ్ బాలకృష్ణ, రాజమండ్రి మేనేజర్ డి సురేష్ 47వ డివిజన్ బిజెపి అధ్యక్షులు ఉమాకాంత్, జనసేన నేత వెంపల్లి గౌరీ శంకర్, టిడిపి డివిజన్ అధ్యక్షులు నాగోతి రామారావు కూటమి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 42 వ,డివిజనులో పర్యటించిన శాసన మండలి సభ్యురాలు పంచుమర్తి అనురాధ



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 42 డివిజన్ లో శాసన మండలీ సభ్యురాలు పంచుమర్తి అనురాధ సోమవారం పర్యటించి బుడమేరు వరద ముంపు గురయిన ఇళ్లలోని బాధితులను పరామర్శించారు. సచివాలయ సిబ్బంది ఎమ్మార్వో తదితర సిబ్బందితో నష్టపరిహారం లెక్కింపు విధానాన్ని క్యాలిక్యులేట్ చేస్తారని అందరు కూడా సహకరించి మీ యొక్క బ్యాంక్ అకౌంట్ నెంబర్ ని కరెక్ట్ అయినది ఇవ్వమని సూచించారు .ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య , శివాజీ, సీతా చంద్రశేఖర్, కోనపురెడ్డి నాగభూషణం , పచ్చ మల్లికార్జున, భాను సాంబశివరావు కాశీ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ముంపు గురైన పొలాల్లో ముందస్తుగా నీటిని తొలగించండి-డా.కృష్ణంరాజ్

**భారీ వర్షాలతో మండలంలో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు**



**జి.కొండూరు,సెప్టెంబర్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి):**భారీ వర్షాల కారణంగా ముంపుకు గురైన పంటలలో ముందస్తు గా నీటిని తొలగించాలని కృషి విజ్ఞాన కేంద్రం మరియు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం గరికపాడు శాస్త్ర వేత్తలు డా.కృష్ణంరాజ్, డా.వెంకటేశ్వర్లు వెల్లడించారు.స్థానిక ఎంపీపీ వినుకొండ లక్ష్మీ తిరుపతమ్మ మైలవరం సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాసరావు మండల వ్యవసాయ అధికారి యమ్. రామ్ కుమార్ లతో కలిసి మండలంలో ని వివిధ గ్రామాలలో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా దెబ్బతిన్న వరి,పత్తి పంటలను వ్యవసాయ శాస్త్రవేత్తలు పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ అవకాశం ఉన్నంతవరకు పంట పొలాల్లో నీటిని తొలగించి మల్టీకే ను దశలవారీగా పిచికారి చేయాలని సూచించారు.పాక్షికంగా దెబ్బతిన్న పంటలను కాపాడుకునేందుకు కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు. పంట నష్టాన్ని అంచనా వేయాలని పేర్కొన్నా రు.ఏడిఏ శ్రీనివాసరావు మాట్లాడుతూ జి.కొండూరు మండలంలో ఖరీఫ్ లో వరి సాగు 1800 హెక్టర్లు అనగా 4500 ఎకరాలు సాగులో ఉండగా 4062 ఎకరాలు ముంపునకు గురై కుళ్ళిన స్థితిలో ఉన్నాయని తెలియజేశారు. అలాగే మండలంలో 5000 వేల ఎకరా లలో పత్తి సాగు చేస్తుండగా 4 వేల ఎకరాల వరకు ముంపుకు గురైనట్లు తెలిపారు.మండల వ్యవసాయ అధికారి రామ్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీలోగా పంట నష్టాన్ని అంచనా లు తయారు చేయనున్నట్లు తెలిపారు. మండలంలో వరి, పత్తి పంటలు సాగు చేస్తూ నష్టపోయిన రైతులు వారి వారి రైతు సేవా కేంద్రాలలో వ్యవసాయ శాఖ సిబ్బందిని సంప్రదించి పాస్ పుస్తకాలు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ త్వరిత గతిన అందజేయాల్సి ఉంటుందని అన్నారు. నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలని ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ కోరారు.ఈ కార్యక్ర మంలో వి ఏ ఏ లు రాంబాబు,వి.అనిత, రైతులు తదితదురులు పాల్గొన్నారు

## రెండు లారీల రేషన్ బియ్యం పట్టివేత



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 10: (వార్తా ప్రభ ప్రతినిధి):**– అక్రమంగా తరలిస్తున్న రెండు లారీల రేషన్ బియ్యాన్ని టాస్క్ ఫోర్స్ పోలీసులు, ఇబ్రహీంపట్నం పోలీసులు ఆదివారం రాత్రి పట్టుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం మైలవరం నుంచి రేషన్ బియ్యాన్ని రెండు లారీల్లో తరలిస్తున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు కొండపల్లి పారిశ్రామికవాడ వద్ద పట్టుకున్నారు. రెండు లారీల్లో 50 టన్నులు రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. లారీలను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఇద్దరు డ్రైవర్లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పంచాయతీలకు చెక్కుల పంపిణీ



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 09 (వార్తా ప్రభ ప్రతినిధి):–** వరద బాధితుల సహాయార్థం ముంపు గ్రామాల పంచాయతీకి ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ రూ.లక్ష మంజూరు చేశారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్ చార్జ్ అక్కల రామ్మోహన రావు చేతుల మీదుగా చిలుకూరు గ్రామ జనసేన పార్టీ కన్వీనర్ దొంతమాల జగదీష్, బోళ్ల భరత్ పయర్ల కృష్ణ రూ.లక్ష చెక్కును సోమవారం అందుకున్నారు. అనంతరం గ్రామ జనసేన పార్టీ కన్వీనర్ జగదీష్ మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు మేరకు లక్ష రూపాయల నిధులను గ్రామ పంచాయతీ సర్పంచ్ మరియు సెక్రటరీకి అందించి చిలుకూరు గ్రామ అభివృద్ధికి, ప్రజల అవసరాలకు ఉపయోగపడేలా చూస్తామని చెప్పారు.

## బుడమేరు కరకట్టలను పరిశీలించిన మంత్రి ఎమ్మెల్యే



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 09(వార్తా ప్రభ ప్రతినిధి):–** అకాల వర్షాలు వరదల నేపథ్యం లో బడమేరు వరద ముంపు వలన కట్టకు గండ్లు పడి విజయవాడ పరిసర ప్రాంతాలు నీట మునిగిపోయాయి. మంత్రి నిమ్మల రామానాయుడు ప్రతేక శ్రద్ద తో బడమేరు కట్టపైనే ఉండి గండ్లు పూడ్చివేత పనులు చేపట్టిన సంగతి విధితమే.మరోమారు మునేరుకు వరద వస్తున్న నేపథ్యం లో సోమవారం నాడు ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయిడు తో కలిసి ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ ఈలప్రోలు వద్ద బుడమేరు కట్ట పై పర్యటించి వరద పరిస్థితిని సమీక్షించారు. ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి వరద పరిస్థితిని అంచనా వేస్తూ తగిన సూచనలు చేశారు.

# 20 లక్షల రూపాయల అంచనాలతో మార్పులు





**విస్సన్నపేట సెప్టెంబర్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ నందు వర్షాల సమయంలో ప్లే గ్రౌండ్ అంతా జలమయం కావడంతో విద్యార్థులు ఇబ్బందులు ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ కావడం జరిగింది. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే లక్ష్యంగా టిడిపి సీనియర్లు ఎన్టీ వెంకటేశ్వరరావు, నెక్కలపు శ్రీనివాసరావు( దాబా శ్రీను) , ఎంపీడీవో ఎస్ వెంకటరమణ ఇంజనీర్ శ్రీనివాసరావులు సంయుక్తంగా వాస్తవ పరిస్థితులను అంచనా వేసి డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేస్తూ హై స్కూల్ ప్రాంగణంలో నీరు నిలవకుండా ఉండే విధంగానూ పల్లంగా ఉన్న తరగతి గదులను హైట్ పెంచి సౌకర్యవంతంగా మార్పులు చేసేందుకు 20 లక్షల రూపాయలు అంచనాలను మంజూరుకు పంపినట్లు ఎంపీడీవో ఎస్ వెంకటరమణ తెలిపారు.

# సమస్య ఎక్కడ ఉంటే అక్కడే ఉంటున్నా -ఎంపీడీవో



**విస్సన్నపేట సెప్టెంబర్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండలంలో విస్తృత వర్షాల కారణంగా నిరంతరం గ్రామాలలో ఎంపీడీవో ఎస్ వెంకటరమణ వెళ్లి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా కలగర గ్రామంలో శానిటేషన్ పనులు చేయించడం జరిగింది.

# పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం

## –తెదేపా నేత వీరస్వామిన్ భరోసా



**నందిగామ సెప్టెంబర్ 9 (వార్త ప్రభ):**– మండల పరిధిలోని కంచల గ్రామంలో మునేటి వరద వల్ల పూర్తిగా నష్టపోయిన పంట పొలాలను మండల వ్యవసాయ శాఖ అధికారితో కలిసి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు వీరంకి వీరస్వామిన్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వీరస్వామిన్ మాట్లాడుతూ విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాద్ చిన్ని మరియు శాసనసభ్యులు తంగిరాల సౌమ్య సహకారంతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కంచల గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రామిరెడ్డి సుబ్బారావు, అధ్యక్షుడు రామ్ రెడ్డి శ్రీనివాసరావు, మాదల సురేష్, పేర్న వేణు,సీతారామయ్య తదితర రైతులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ పోరాటంలో వీరవనిత చాకలి ఐలమ్మ

## పోరాట పటిమ, ఉద్యమ స్ఫూర్తికి ప్రతీక ఐలమ్మ
## రజక సంఘం నాయకులు పాలడుగుల కనకరాజు

**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 10 (వార్తాప్రభ ప్రతినిధి)**తెలంగాణ రైతాంగ పోరాటంలో వీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు రజక సంఘం నాయకులు పాలడుగుల కనకరాజు. ఈ మేరకు మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఎరువుల కర్మాగారం గేట్ సమీపంలో ఆమె చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు పలువురు నాయకులు. ఈ సందర్భంగా నాయకులు కనకరాజు మాట్లాడుతూ.... పోరాట పటిమ, ఉద్యమ స్ఫూర్తికి ప్రతీక ఐలమ్మ అని గుర్తు చేశారు. భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం జ్వలించిన నిప్పుకణిక అని, తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత అని కీర్తించారు.



# ఊహించని వరదలు, అధిక వర్షపాతం, విపత్తులతో సామాన్యుడి జీవనం అతలాకుతలం

- చంద్రబాబు వయస్సు, ఆరోగ్యం ఏది లెక్కచేయకుండా సహాయక కార్యక్రమాలు చేపడుతున్నారు
- రైతన్నలను కూటమి ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుంది
- ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





**వీరులపాడు,సెప్టెంబర్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి)**ముంపు ప్రాంతాలను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశించారు. సోమవారం ఉదయం వరద ప్రాంతాల్లో ఏం.ఎల్. ఏ .సౌమ్య పర్యటించారు. ఈ క్రమంలో మాట్లాడుతూ, ప్రభుత్వ యంత్రాంగం, మంత్రులు, శాసనసభ్యులు.. బాధితులకు భరోసా కల్పించి సహాయక కార్యక్రమాలలో నిమగ్నమయ్యారన్నారు. ఫుడ్, వాటర్ సకాలంలో అందడంపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారన్నారు. మున్నేరు కృష్ణ వరదల కారణంగా నందిగామ నియోజకవర్గంలో యేటిపట్టులో అనేక గ్రామాలు దెబ్బతిన్నాయన్నారు. రైతులు తీవ్రంగా నష్టపోయారని, దాదాపు 16 వేల హెక్టర్ల పంట నష్టం జరిగిందని అధికారులు వివరించినట్టు తెలిపారు.పత్తి, మిర్చి, మినుము, పెసర నువ్వులు ఇలా పెద్ద ఎత్తున పంట నష్టం జరిగిందని రైతన్నలెవ్వరూ అధైర్య పడవద్దని కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉండి నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకుంటుందని, జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా ఈ సమస్యలన్నింటిని తీసుకెళ్తానని వారికి భరోసా ఇచ్చారు. పూర్తిగా దెబ్బతిన్న ఇళ్లను అధికారులు నమోదు చేస్తున్నారరని అన్ని విధాల అందరిని ఆదుకునే బాధ్యత కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీసుకుంటారని వారికి ధైర్యం చెప్పారు. వరదల సమయంలో విపత్కర పరిస్థితులలో నియోజకవర్గంలోని మండలాలలో మరియు పట్టణంలో ఎక్కడికక్కడ పునరావస కేంద్రాలను ఏర్పాటు చేసి వరద బాధితులకు మౌలిక సదుపాయాలను మరియు భోజన ఏర్పాట్లకు ఎక్కడ అంతరాయం కలగకుండా నిరంతరం పర్యవేక్షణలో నిమగ్నమై పనిచేసిన ఎన్డీఏ కూటమి నేతలు అధికారులు ప్రతి ఒక్కరికి పేరుపేరునా అభినందనలను తంగిరాల సౌమ్య తెలియజేశారు.

# వరద బాధితులకు మేముసైతం అంటూ....

# దుప్పట్లు పంచిన గౌడ కుల సేవా సంఘాల నాయకులు



**రేపల్లె టౌన్ సెప్టెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఒకవైపు వరద బీభత్సం, మరోవైపు ఎడతెరిపి లేకుండా కుంభ వృష్టి వెరసి సర్వం కోల్పోయిన లక్షలాది మంది వరద బాధితులను చేయూతకు మేముసైతం అంటూ గౌడకుల సేవా సంఘాలు రంగంలో దిగాయి.రాష్ట్ర రెవెన్యూ శాఖామాత్యులు అనగాని సత్యప్రసాద్ నియజకవర్గం లోని పెనుముడి దగ్గర ఉన్న పల్లెపాలెం లో మంత్రి అన్నయ్య అనగాని శివప్రసాద్ ఆధ్వర్యంలో వరద బాధితులకు దుప్పట్లు పంపిణీ నిర్వహించారు. సుష్మా గౌడ్ ఫౌండేషన్. గౌడసేవా ట్రస్టు గుంటూరు అర్బన్ గౌడ సంఘం వారు ఒక లక్ష ఒక వేయి రూపాయలు విలువ కలిగిన దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో గౌడసేవ ట్రస్టు గౌరవాధ్యక్షులు పామర్తి సాంబశివరావు, అధ్యక్షులు దాసరి వెంకట్రావు, ఉపాధ్యక్షలు చేన్ను శ్రీనివాస్ కుమార్, సుష్మా గౌడ్ ఫౌండేషన్ అధ్యక్షులు జల్లెడ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు బంటి గౌడ్, గుంటూరు అర్బన్ గౌడ సంఘం తెలుగుదేశం నాయకులు సమ్మెట కోటేశ్వరరావు,నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు అధికారులు తదతరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంనుకు సహకరించిన దాతలు...అరుణాచలం మాణిక్యవెల్ రూ35000,జల్లెడ శ్రీనివాసరావు రూ 15000,పామర్తి సాంబశివరావు రూ11000,చేన్ను శ్రీనివాస్ కుమార్ రూ 10000,దాసరి వెంకట్రావు రూ 10000సమ్మెట కోటేశ్వరరావు రూ 10000,ఈడే మురళీ కృష్ణ రూ 10000,చొప్పున ఆర్థిక సాయం అందించారు. దాతలందరికిసుష్మా గౌడ్ ఫౌండేషన్ గౌడ సేవా ట్రస్టు,గుంటూరు అర్బన్ గౌడ సంఘం తరుపున ఆ సంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# నలుగురు ముద్దాయిలు అరెస్ట్

- 21 కేసుల్లోని సుమారు కోటికి పైగా సొత్తు స్వాధీనం
- జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



**కాకినాడ,సెప్టెంబర్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి)** జిల్లాలో వివిధ ప్రాంతాలలో జరిగిన 21 ఇంటి దొంగతనాలు, నేరాలకు సంబంధించి వివిధ కేసుల్లో దొంగతనం కాబడిన 84 లక్షల విలువ చేసే 1200 గ్రాముల బంగారం, సుమారు 10 లక్షల విలువ చేసే 11 కిలోల వెండి, ఒక మోటార్ సైకిల్ను సుమారుగా కోటికి పైబడిన సొత్తును సర్పవరం ఇన్స్పెక్టర్ పెద్దిరాజు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ కృష్ణ, సీసీఎస్ ఎస్ఐ వినయ ప్రతాప్ వారి సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నేరాలను ఛేదించి వారిని అరెస్టు చేశారని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మంగళవారం తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన విలేకరులతో సమావేశం ఏర్పాటు చేసి ఆ వివరాలను వెల్లడించారు. దీనికి సంబంధించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ ముఖ్యంగా ఈ దొంగతనాలు టేకుమూడి శ్రీకాంత్, వల్లి లక్ష్మణ్ కుమార్ అనే పాత ముద్దాయిలు కాకినాడ పట్టణం, ఇంద్రపాలెం, తిమ్మాపురం, సామర్లకోట, పెద్దాపురంలలో పగలు ఇంటి బయట తాళాలు వేసిన ఇళ్ళను గుర్తించడానికి పగటి పూట తిరుగుతూ రాత్రి సమయంలో సదరు ఇళ్ళలోకి దూకి తలుపులు, తాళాలు బద్దలు కొట్టి దొంగతనాలు చేస్తూ సదరు దొంగిలించిన సొత్తును గుర్తు తెలియని వ్యక్తులకు విక్రయించి సదరు సొమ్ములను జల్సాలు చేసేవారని ఎస్పీ చెప్పారు. ప్రధాన ముద్దాయిలను సోమవారం సర్పవరం గ్రామ శివారు భవన్నారాయణ స్వామి గుడి సమీపములో ఉన్నారని రాబడిన సమాచారం మేరకు గుర్తించి అరెస్ట్ చేసి వారి నుంచి దొంగిలించిన సొత్తును, మోటార్ సైకిల్ను స్వాధీన పరుచుకొని వారిచ్చిన సమాచారంపై దొంగ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ముద్దాయిలను రిమాండ్కు తరలించామని చెప్పారు.ఇటీవల కాలంలో దొంగ సొత్తును పెద్ద ఎత్తున రికవరీ చేయటం ఇదేనని చెప్పారు. వీరిని పట్టుకొని రికవరీ చేయటంలో పత్యేక కృషి చేసిన అడిషనల్ ఎస్పి (పరిపాలన) ఎన్జెవి భాస్కర రావు, కాకినాడ ఎస్డిపిఓ రఘువీర్ విష్ణు, ఎస్బి డీఎస్పీ సిహెచ్ శ్రీరామ కోటేశ్వరరావు, సర్పవరం ఇన్స్పెక్టర్ బి పెద్ది రాజు, క్రైమ్ ఇన్స్పెక్టర్ వి కృష్ణ, సర్పవరం సబ్– ఇన్స్పెక్టర్ కె రామకృష్ణ మూర్తి , క్రైమ్ సబ్– ఇన్స్పెక్టర్ వినయ్ ప్రతాప్లను, సర్పవరం సిబ్బంది ఏఎస్ఐ బలరాం, హెడ్ కానిస్టేబుల్స్ సత్తిబాబు, రాజు, గణేష్, పిసిలు వెంకట రత్నం, క్రైమ్ సిబ్బంది గోవిందరావు, ధనరాజు సత్యమూర్తి, చిన్న, వర్మ, మౌళి, నాయుడు, ఐటి కోర్ పిసి స్వామిలను ఈ సందర్భంగా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పత్యేకంగా వారిని అభినందిచారు.

# తొమ్మిది రోజులుగా అన్నార్తులకు అండగా పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి

## సుమారు 1 లక్షా 20 వేలమంది కి భోజనాలు అంద జేత



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) వరద బాధితుల కోసం చిట్టినగర్ లోని విశ్వబ్రాహ్మణ కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన వంటశాలను మంగళవారం టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి ఎమ్మెస్ భైగ్ సందర్శించారు. సుజనా ఫౌండేషన్ ద్వారా జరుగుతున్న ఏర్పాటులను పరిశీలించి భోజనం చేశారు. అనంతరం మాట్లాడుతూ ఆహరం చాలా రుచికరంగా ఉందన్నారు. బాధితుల కోసం గత తొమ్మిది రోజులుగా నిరంతరాయంగా ఆహారాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే సుజనా ను అభినందించారు. తొమ్మిది రోజులుగా 1,20,000 మందికి పైగా బాధితులకు ఆహారాన్ని వాటర్ బాటిళ్లను అందించి సుజనా అన్నార్తులకు అండగా నిలబడ్డారన్నారు. నాణ్యతలో రాజీ లేకుండా తిన్న వారంతా సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

# వరద బాధితులకు ఆఫ్కాన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఆర్థిక సహాయం



**విజయవాడ,సెప్టెంబర్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ లో వరద బాధితుల సహాయార్థం ఆఫ్కాన్ ఇన్ ఫ్రా స్ట్రక్చర్ కంపెనీ, చార యూనిట్, గుజరాత్ వైస్ ప్రెసిడెంట్ ఐ.విద్యాసాగర్ చొరవతో ఉద్యోగులు ఒకరోజు వేతనం రూ. 3.50 లక్షలు ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా అందించారు. విద్యాసాగర్.. నెల్లూరు జిల్లా కావలి ప్రాంతానికి చెందినవారు. సివిల్ ఇంజనీరింగ్ పట్టభద్రులు అయిన విద్యాసాగర్ తరపున ఆయన ఇంజనీరింగ్ సహచర విద్యార్థి, సమాచార శాఖ అధికారి సి వి కృష్ణారెడ్డి మంగళవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ముఖ్యమంత్రి కి సహాయానికి సంబంధించిన డీడీ అందజేశారు.భారత దేశంలో ఆఫ్కాన్స్ ఎన్నో ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులను నిర్మించింది. గుజరాత్ లోని చార ప్రాంతంలో గ్రీన్ ఫీల్డ్ పోర్ట్ నిర్మాణం వేగంగా జరుగుతోంది..

**మహారాజశ్రీ క్రిష్ణాజిల్లా మచిలీపట్నం అడిషినల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో**
E.A. 262/2023 In E.A. 105/2017
In
E.P. 92/2016 In O.S. 3/2015
Between :-
చింతలపూడి విక్రమ్ కుమార్ ... పిటీషనరు
&
మాగాటి క్రిష్ణ కుమారి మరియొకరు
... రెస్పాండెంట్సు
**2వ రెస్పాండెంటు** :
చలమలశెట్టి రామలక్ష్మీ, W/o. రమేష్, హిందువు, వయస్సు : 49 సం.లు., డోరు నెంబరు 3/124, వర్రే గూడెం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.
పై నెంబర్లలో పై అడ్రస్సు గల 2వ రెస్పాండెంటుకు నోటీసు నిమిత్తం ది. 30-09-2024వ తేదీకి వాయిదా అయి వున్నది. కావున పై నెంబర్లలోని 2వ రెస్పాండెంటు ది. 30-09-2024న ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టు వారి యెదుట స్వయంగా గానీ లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని యిందు మూలముగా తెలియజేయటమైనది.
**వాయిదా తేది : 30-09-2024**
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము)
ఇట్లు
**శిర్విశెట్టి నగధరనాథ్**
పిటీషనరు తరపున అడ్వకేట్
మచిలీపట్నం. సెల్ : 9440423525
09-09-2024

**మహారాజశ్రీ క్రిష్ణాజిల్లా మచిలీపట్నం అడిషినల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో**
E.A. 263/2023 In E.A. 105/2017
In
E.P. 92/2016 In O.S. 3/2015
Between :-
చింతలపూడి విక్రమ్ కుమార్ ... పిటీషనరు
&
మాగాటి క్రిష్ణ కుమారి మరియొకరు
... రెస్పాండెంట్సు
**2వ రెస్పాండెంటు** :
చలమలశెట్టి రామలక్ష్మీ, W/o. రమేష్, హిందువు, వయస్సు : 49 సం.లు., డోరు నెంబరు 3/124, వర్రే గూడెం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.
పై నెంబర్లలో పై అడ్రస్సు గల 2వ రెస్పాండెంటుకు నోటీసు నిమిత్తం ది. 30-09-2024వ తేదీకి వాయిదా అయి వున్నది. కావున పై నెంబర్లలోని 2వ రెస్పాండెంటు ది. 30-09-2024న ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టు వారి యెదుట స్వయంగా గానీ లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని యిందు మూలముగా తెలియజేయటమైనది.
**వాయిదా తేది : 30-09-2024**
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము)
ఇట్లు
**శిర్విశెట్టి నగధరనాథ్**
పిటీషనరు తరపున అడ్వకేట్
మచిలీపట్నం. సెల్ : 9440423525
09-09-2024

**మహారాజశ్రీ క్రిష్ణాజిల్లా మచిలీపట్నం అడిషినల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో**
E.A. 264/2023 In E.A. 105/2017
In
E.P. 92/2016 In O.S. 3/2015
Between :-
చింతలపూడి విక్రమ్ కుమార్ ... పిటీషనరు
&
మాగాటి క్రిష్ణ కుమారి మరియొకరు
... రెస్పాండెంట్సు
**2వ రెస్పాండెంటు** :
చలమలశెట్టి రామలక్ష్మీ, W/o. రమేష్, హిందువు, వయస్సు : 49 సం.లు., డోరు నెంబరు 3/124, వర్రే గూడెం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.
పై నెంబర్లలో పై అడ్రస్సు గల 2వ రెస్పాండెంటుకు నోటీసు నిమిత్తం ది. 30-09-2024వ తేదీకి వాయిదా అయి వున్నది. కావున పై నెంబర్లలోని 2వ రెస్పాండెంటు ది. 30-09-2024న ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టు వారి యెదుట స్వయంగా గానీ లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని యిందు మూలముగా తెలియజేయటమైనది.
**వాయిదా తేది : 30-09-2024**
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము)
ఇట్లు
**శిర్విశెట్టి నగధరనాథ్**
పిటీషనరు తరపున అడ్వకేట్
మచిలీపట్నం. సెల్ : 9440423525
09-09-2024

# ఆదర్శం కమలాలు



సరస్సులో కమలాలు
సొగసైన కమలాలు
కనువిందు చేయునట్టి
చిట్టి చిట్టి కమలాలు
విచ్చుకున్న కమలాలు
విందు చేయు కమలాలు
అందరి హృదయాలనే
కొల్లగొట్టు కమలాలు
నీటిలోని కమలాలు
సాటిలేని కమలాలు
మల్లెలాంటి వన్నెగల
ముద్దులొలుకు కమలాలు
నీటి తల్లి ఒడిలోన
పవళించే కమలాలు
పరిమళాలు వెదజల్లు
శ్రేష్టమైన కమలాలు
వైద్యానికి పనికి వచ్చు
ఉపకారులు కమలాలు
పంకజం మరో పేరు
మహోన్నతం వాటి తీరు
బురదలోన పుట్టినా
అంటకుండా ఉంటుంది
జ్ఞానమున్న మానవునికి
పాఠాలు నేర్పుతుంది

**-గద్వాల సోమన్న**
9966414580



# గంగమ్మ తల్లి శాంతించి, బుడమేరు ప్రాంత ప్రజలను కాపాడమ్మా

## తెలుగుదేశం శ్రేణుల వేడుకోలు.

## గంగమ్మ తల్లికి చీరలు పసుపు కుంకుమ సమర్పించిన భక్తులు

**విజయవాడ సెంట్రల్,** వినాయక చవితి సందర్భంగా బుడమేరు వరద తగ్గాలని, గంగమ్మ తల్లి ని శాంతించి బుడమేరు వాగు ప్రజలను చల్లని చూపుతో దయ చూపమని పసుపు కుంకుమ చీర జాకెట్ గాజులు సమర్పించి తెలుగుదేశం నాయకులు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలోవిజయవాడ సెంట్రల్ నియోజకవర్గ 30వ డివిజన్ స్థానిక తెలుగు మహిళా నాయకురాలు గరిమెళ్ళ రాధిక దంపతులతోపాటు, మధు కోటేశ్వరమ్మ, తులిమెలి పోలేరమ్మ, అంగడాల బాలరాణి, లక్కిశెట్టి కనకారావు (సాయి), కొండూరు శ్రీనివాసరావు, గులుపిల్లి సింహాచలం, డావాల పవన్ తదితర స్థానికలు పాల్గొని వేడుకోవడం జరిగింది.

## సహాయక చర్యలకు జిల్లా యంత్రాంగము సర్వం సిద్ధం

**అమలాపురం, సెప్టెంబర్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి)**గోదావరి నదికి వరద వచ్చే అవకాశం ఉన్నందున సహాయక చర్యలకు జిల్లా యంత్రాంగాన్ని సర్వ సన్నద్ధం చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆర్ .మహేష్ కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లో వరద స్థితిగతులు సహాయక చర్యల కు సంబంధించి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు రోజులుగా మహారాష్ట్ర శబరి నది పరివాహక ప్రాంతాలలో భారీగా కురుస్తున్న వర్షాలు మూలంగా గోదావరి నదికి వరద ప్రభావం తిరిగి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. భద్రాచలం నుండి 8 గంటలలో గోదావరి బ్యారేజ్ కు వరద చేరే అవకాశం ఉందన్నారు బుధవారం ఉదయానికి 10 లక్షల క్యూసెక్కులు దాటి రెండో ప్రమాద హెచ్చరికను జారీ చేసే అవకాశం ఉందన్నారు. రెండో ప్రమాద హెచ్చరిక జారీ అయిన పిదప 44 ఆవాసాలకు త్రాగునీటి అద్దటి సమస్య ఉత్పన్నం కానున్నదని తదనుగు ణంగా త్రాగునీటి సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. రాబోయే మూడు రోజులు కోనసీమ ప్రాంత లంక గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. నూటికి నూరు శాతం రక్షణ చర్యలతో జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన మోటారు బోట్లు ద్వారా లైఫ్ జాకెట్లు ధరించి సుఖంగా గమ్య స్థానాలకు చేరు కోవాలని సూచిం చారు. వరదలు, గణేష్ నిమజ్జ నం ఏర్పాట్లపై జిల్లా యం త్రాంగం భద్రతాపరంగా అన్ని చర్యలు చేపట్టిం దన్నారు. సహాయ పునరావాస కార్యక్రమాల కొరకు జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ (ఎన్డీఆర్ ఎఫ్) బృందాలు జిల్లాకు రానున్నాయన్నారు.



## ముంపు బాధితుల సహాయార్థం రూ.50 వేలు చెక్కు అందజేత

**అమలాపురం సెప్టెంబర్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి)** ఇటీవల రాష్ట్రంలో విజయవాడ తదితర ప్రాంతాలలో భారీ వర్షాలు వరదలు మూలంగా ముంపు బారిన పడిన ముంపు బాధితుల సహాయార్థం స్థానిక విశ్వం వాయిస్ దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్ కె.వెంకటేశ్వరరావు ,గణేష్ కిరాణా కుప్పాల బ్రదర్స్ రూ. 50 వేల చెక్కును ముఖ్యమంత్రి సహాయనిధికి మంగళవారం స్థానిక కలెక్టరేట్లో జిల్లా కలెక్టరు ఆర్.మహేష్ కుమార్ అందించారు. ప్రతి ఒక్కరూ ముంపు బాధితుల సహాయక చర్యల నిమిత్తం ఉదారంగా విరాళాలు అందించి ఆదుకోవడం సంతోషదాయకమని ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు తెలిపారు.కే.వెంకటేశ్వరరావు బ్రదర్స్ ను ఆయన సందర్భంగా అభినం దించారు.



## విజయవాడలోని 41 డివిజన్లో నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న డాక్టర్ ఉగ్ర

**కనిగిరి, సెప్టెంబర్ 10 :వార్తా ప్రభ ప్రతినిధి** విజయవాడ నగరాన్ని అతలాకుచలం చేసిన తుఫాను ప్రభావంతో ముంపుకు గురైన ప్రాంతాలలో భాగంగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి 41 డివిజన్ ఇంచార్జిగా ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు నియమించారు. 41 డివిజన్లో అనేక సహాయ కార్యక్రమాలు చేపట్టి డివిజన్లో ఎటువంటి మురికి, బురద లేకుండా అహర్నిశలు కృషిచేసి అందరి మన్ననలు అందుకున్నారు. అందులో భాగంగా కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని వ్యాపారస్తుల సహకారంతో 19 రకాల నిత్యావసర సరుకులు 41 డివిజన్లో పంపిణీ చేశారు. 41 డివిజన్లో అహర్నిశలు పర్యటిస్తూ అక్కడి ప్రజల యోగక్షేమాలు గమనిస్తూ ఉన్న డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు.



## ముత్యాలమ్మ విలువైన రాయి దొంగతనంపై ఎమ్మెల్యే ఫిర్యాదు

**విసన్నపేట సెప్టెంబర్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక మండలంలోని పుట్రెల గ్రామపంచాయతీ జానాలగడ్డ పరిధిలోని ముత్యాలమ్మ విలువైన రాయి చోరీపై తిరువూరు శాసనసభ్యులు కొలికిపూడి శ్రీనివాసరావు ఎంక్వైరీ చేయవలసిందిగా కోరుతూ విస్సన్నపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ విషయమై ఎస్ ఐ రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ సమగ్ర దర్యాప్తు చేస్తామని ఆయన తెలియజేశారు.



## వరద బాధితులకు అల్పాహారం పంపిణీ

**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 10(వార్తా ప్రభ ప్రతినిధి):**–ఇటీవల కురిసిన భారీ బుడమేర కాలువకు గండిపడటంతో పలు గ్రామాలు వరద ముంపులో చిక్కుకున్నాయి కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ముంపు ప్రాంతాలైన ఇందిరమ్మ కాలనీలో బాధితులకు ఉదయం అల్పాహారం పంపిణీ చేశారు. సుమారు 500 కుటుంబాలకు ఉదయాన్నే అల్పాహారం అందించారు. కష్ట కాలంలో మానవతా దృక్పథంతో సాటి మనిషికి సహాయపడాలని తమ వంతు కృషి గా బాధితులకు అల్పాహారం అందించామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైలవరం ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రకాష్ ,పోతురాజు ప్రేమ్ చంద్, గుంటూరు చంద్రశేఖర్, వేంపటి రాజీవ్, కొత్తపల్లి సత్య పాల్, పోతురాజు క్రాంతి కుమార్, కొమరవల్లి రవి కుమార్, దగ్గుపాటి ఉపేంద్ర, బొక్కినాల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి స్కాలర్ షిప్ పరీక్ష "అంతే 2024"కు దరఖాస్తుల ఆహ్వానం




**కాకినాడ :సెప్టెంబర్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి)**జాతీయస్థాయిలో నీట్, జేఈఈ పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు తర్ఫీదు నిచ్చే శిక్షణా కార్యక్రమానికి స్కాలర్షిప్లు పొందేందుకు నిర్వహించే ప్రతిభా పరీక్ష 'అంతే 2024' కు దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్టు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ప్రతిష్టాత్మకంగా వరుసగా 15వ సంవత్సరం నిర్వహిస్తున్న ఈ పోటీ పరీక్ష ద్వారా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నూరు శాతం స్కాలర్షిప్ ఇవ్వడంతో పాటు ఫ్లోరిడాలోని కెనడీ స్పేస్ సెంటర్ ను సంప్రదించే అవకాశాన్ని ఆకాష్ కల్పిస్తున్నట్టు స్టేట్ డిప్యూటీ డైరెక్టర్ ఆర్ వి ఎస్ మూర్తి, స్టేట్ బిజినెస్ హెడ్ నిషాంత్ మిశ్రా తెలిపారు. ఈ మేరకు కాకినాడలోని భాస్కర్ నగర్ లో ఏర్పాటు చేసిన పోస్టర్ ఆవిష్కరణలో వారు పాల్గొని వివరాలు వెల్లడించారు. అక్టోబర్ 19 నుంచి 27 వరకు ఈ పోటీ పరీక్ష ఆన్ లైన్ , ఆఫ్ లైన్ లోనూ నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. నీట, జేఈఈలలో జాతీయ స్థాయి ఉత్తమ ర్యాంకులు సాధించడంలో తమ విద్యార్థులు ముందంజలో ఉన్నారని, దేశంలో ప్రతిష్టాత్మకమైన సంస్థగా దాదాపు 300 పైగా బ్రాంచిలు కలిగి వేల సీట్లు ప్రతి ఏట తమ విద్యార్థులు విజయం సాధిస్తున్నారని పేర్కొన్నారు. కాకినాడ బ్రాంచి ద్వారా కూడా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని తెలిపారు. ఆంతే 2024 అక్టోబర్ 19–27, 2024 మధ్య భారతదేశంలోని 26 రాష్ట్రాలు,కేంద్ర పాలిత ప్రాంతాలలో ఆన్లైన్, ఆఫ్ లైన్ విధానంలో జరుగుతుంది. టాప్ స్కోరర్లు నగదు అవార్డులను కూడా అందుకుంటారు. అంతే ఆఫ్లైన్ పరీక్షలు 2024 అక్టోబర్ 20, 27 తేదీలలో దేశవ్యాప్తంగా ఆకాష్ ఇన్స్టిట్యూట్లోని 315o కేంద్రాలలో ఉదయం 10:30 నుండి 11:30 వరకు నిర్వహించబడతాయి. ఆన్లైన్ పరీక్షలను అక్టోబర్ 19 నుండి 27, 2024 వరకు ఎగ్జామ్ విండో సమయంలో ఎప్పుడైనా నిర్వహించవచ్చు. విద్యార్థులు తమకు అనుకూలమైన ఒక గంట స్లాట్ను ఎంచుకోవచ్చు. అంతే మొత్తం 90 మార్కులతో ఒక గంట సమయపు పరీక్షగా ఉంటుంది. విద్యార్థుల గ్రేడ్, స్ట్రీమ్ ఆకాంక్షల ఆధారంగా 40 బహుళ–ఎంపిక ప్రశ్నలను కలిగి ఉంటుంది. ఫలితాలు అంతే వెబ్సైట్ %ఖిత్ప్రవ.ఖుఝెంప్ర.ఖిఏ.ఐఅ%లో అందుబాటులో ఉంటాయి. ఈ సమావేశంలో స్టేట్ డిప్యూటీ డైరెక్టర్ ఆర్ వి ఎస్ మూర్తి, స్టేట్ బిజినెస్ హెడ్ నిషాంత్ మిశ్రా, అకాడమిక్ హెడ్ మని శేఖర్, బ్రాంచి హెడ్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతుల సంక్షేమమే కృష్ణా మిల్క్ యూనియన్ ఆశయం- చైర్మన్ చలసాని ఆంజనేయులు



**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 10(వార్తాప్రభ)**ఇటీవల వచ్చిన వర్షాలు బుడమేరు వరదల వల్ల విజయవాడ ఫ్యాక్టరీ తీరని నష్టాలు ఏర్పడినప్పటికీ వీరవల్లి లో ప్రాజెక్ట్ కామధేను నిర్మించటం వలన విజయా డెయిరీ ని నిలబెట్టగలిగామని చైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. సోమవారం ఉదయం ప్రాజెక్ట్ కామధేను వీరవల్లి లో 292 వ పాలకవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన విలేఖరుల సమావేశంలో చైర్మన్ చలసాని మాట్లాడుతూ 200 కోట్ల రూపాయలతో ప్రాజెక్ట్ కామధేను వీరవల్లి లో సమయానికి కట్టటం వలన మనము మన రైతులు నిలబడగలిగి ఉన్నామని అన్నారు. విజయవాడ ఫ్యాక్టరీ లో ముంపు ఎప్పుడు తగ్గుతుందో తెలియదు మిషనరీ పరిస్థితి తెలియదు అయినా పాలకవర్గం అహర్నిశలు కష్టపతున్నాం. అధికారులు గాని మేం గాని కష్టపడేది వినియోగ దారులకు , రైతులకు న్యాయం చేయాలనేది మా ఆశయం అని అన్నారు. రేయింబవళ్ళు పాడి రైతు పడే కష్టం చెప్పలేనిదన్నారు. కరోనా వంటి సంక్షోభ సమయంలో సైతం రైతుకు రేటు పెంచి దేశంలోనే ముందున్నమన్నారు. అలాగే వరద సంక్షోభాన్ని కూడా తట్టుకొని నిలబడగలిగామంటే మామూలు విషయం కాదన్నారు. కష్టపడే రైతు కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అందించటమే కాకుండా బోనస్ విషయంలో సంవత్సరానికి మూడు సార్లు ఇస్తున్నామన్నారు. కంప్యూటర్లు ముంపుకు గురైన మిషనరీ పాడైనా ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుని పేమెంట్లు సరైన సమయంలో ఇవ్వగలిగామని చైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. ఈ సమావేశంలో విజయా డెయిరీ ఎం డి కొల్లి ఈశ్వరబాబు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి మాత విగ్రహాన్ని పరిశీలించిన జనసేన నేతలు

**కోడూరు,సెప్టెంబర10( వార్త ప్రభ) :**మహాబలేశ్వరం లో పుట్టిన కృష్ణానది కొన్ని వందల కిలోమీటర్లు ప్రయాణిస్తూ హంసలదీవి సాగర సంగమం వద్ద సంఘమించే ప్రాంతాన్ని మంగళవారం నాడు కోడూరు మండల జనసేన పార్టీ నేతలు అవనిగడ్డ శాసనసభ్యులు డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్ సూచనలతో పరిశీలించారు. ముందుగా సంగం వద్ద గల కృష్ణవేణి మాత విగ్రహానికి, పాదాలకు పూజలు నిర్వహించారు. సందర్భంగా జనసేన నేతలు మాట్లాడుతూ వైసిపి ఐదు సంవత్సరాల పరిపాలనలో సాగర సంగమ ప్రాంతాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, ఇసుమంత అభివృద్ధి కూడా చేయలేదని, సాగర సంగమం వద్ద నేడు శిథిలమైన భవనం, చుట్టూ ముళ్ళ చెట్లు వంటి వాటితో నిండిపోయి ఉందని, ఈ విధంగా ఉండటానికి కారణం కేవలం వైసీపీ పాలకుల నిర్లక్ష్యంతోనే ఆరోపించారు. సాగర సంగం ప్రాంతం రహదారి, భవనాలు నిర్మాణాలు జరిగాయి అంటే అది మండలి బుద్ధ ప్రసాద్ వాళ్ళ సాధ్యమైందని, 2016 కృష్ణా పుష్కరాల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటు, ఎంతోమంది మంత్రులు, గవర్నర్లు, స్వామీజీలు ఈ ప్రాంతానికి వచ్చారని, ఈ ప్రాంత విశిష్టతను బాహ్య ప్రపంచానికి తెలియజేయడానికి మండలి బుద్ధ ప్రసాద్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. జై జానకి నాయక సినిమా విజయోత్సవ కార్యక్రమాన్ని కూడా ఈ ప్రాంతంలో నిర్వహించడం జరిగిందని ఆ పార్టీ నేతలు గుర్తు చేశారు. మళ్లీ మండలి బుద్ధప్రసాద్ హయాంలోనే కృష్ణ పుష్కరాలు వస్తున్నాయని రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం లో మండలి బుద్ధ ప్రసాద్ ఆధ్వర్యంలో సాగర సంగం మరింత అభివృద్ధి చెందుతుందనిఅన్నారు. వరదల నేపథ్యంలో కృష్ణవేణి మాత విగ్రహాన్ని సాగర సంగం ప్రాంతాలను పరిశీలించాలని ఆదేశించారని ఆయన ఆదేశాల మేరకు సాగర సంగమం ప్రాంతాన్ని పరిశీలించడానికి రావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మరే గంగయ్య ఉమ్మడి కృష్ణాజిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, మాజీ బ్యాంక్ చైర్మన్ పూతబోయన కరుణ్ కుమార్, మాజీ నీటి సంఘాల అధ్యక్షులు పూతబోయన సీతారత్న సాయిబాబు,మాజీ డిసి వైస్ చైర్మన్ కాగిత రామారావు, చందు రామాంజనేయులు, చెన్ను చిన్న వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

- మాజీ ఎమ్మెల్యే బూరగడ్డ వేద వ్యాస్ భరోసా

**కృత్తివెన్ను సెప్టెంబర్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి)**భారీ వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందని వేదవ్యాస్ భరోసా ఇచ్చారు. కృత్తి వెన్ను మండలం సీతనపల్లి యండపల్లి వంటిల్లు తదితర ప్రాంతాల్లో ఆయన మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ముంపుకు గురైన మాజీ ఎంపీపీ వట్టికూటి విశ్వేశ్వరరావు పొలాలతోపాటు ఇతర రైతుల పొలాలను కూడా రైతులతో కలిసి ఆయన పరిశీలించారు. రైతుల ఆవేదనను విన్న వ్యాస్ వెంటనే వ్యవసాయ శాఖ అధికారులతో ఫోన్లో మాట్లాడారు. నిబంధనల పేరుతో రైతులను ఇబ్బంది పెట్టవద్దని ఆయన సూచించారు. నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుముఖంగా ఉన్న నేపథ్యంలో ప్రతి రైతును తప్పనిసరిగా ఆదుకోవలసిన అవసరం ఉందన్నారు. అవసరమైతే తాను వ్యవసాయ శాఖ మంత్రితో మాట్లాడి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూస్తానని అన్నారు ఈ పర్యటనలో మాజీ సర్పంచ్ లు పుప్పాల నరసింహారావు, కూనసాని శ్రీనివాస్, అర్జంపూడి ఏసుబాబు, కొప్పర్తి బాబీ, కూనసాని అశోక్, అర్జంపూడి సరస్వతి రావు, ఎడుంబాకుల ఫణి, ఇల్లూరి నాగబాబు, కొక్కు బాబ్జి, టీ వాసు, బుద్దన శివ తదితరులు పాల్గొన్నారు.



## ఆశీస్సులు అందించిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు



**విస్సన్నపేట సెప్టెంబర్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక మండల కేంద్రంలో టిడిపి యువ నాయకుడు తుమ్మలపల్లి సునీల్ జన్మదిన ఉత్సవ మహోత్సవ కార్యక్రమంలో తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు పాల్గొని తమ ఆశీస్సులు అందించారు. కేకు కట్ చేసి అనంతరం సునీల్ కు ఎమ్మెల్యే తినిపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి నాయకులు నెక్కలపు శ్రీనివాసరావు (దాబా శ్రీను) , నాదెళ్ల నాగమణి, తుమ్మలపల్లి అనిల్, మండల మహిళా టిడిపి అధ్యక్షురాలు సాంబారు నాగలక్ష్మి, పట్టణ టిడిపి అధ్యక్షులు మర్రిబోయిన వెంకటేశ్వరరావు( చిన్నోడు) , ఆసుపత్రి కమిటీ డైరెక్టర్లు వడ్లమూడి చంటి, మురుగుల ప్రసాద్, ముత్తంశెట్టి వంశీ, కిలారి అప్పారావు ధమాలపాటి సాంబశివరావు పి రామకృష్ణ ఆకుల సత్యనారాయణ పలగాని మాధవ కేజీ స్వామి పలగాని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## పోషకాహారం వల్లే పూర్తి ఆరోగ్యం

### కోటవానిపాలెంలో పోషకాహార మాసోత్సవం



**పెడన సెప్టెంబర్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి)** పోషకాహారం తీసుకోవడం వల్లే పసిపిల్లలు గర్భిణీలు బాలింతల ఆరోగ్యం మెరుగవుతుందని ఐసిడిఎస్ నందమూరు సెక్టార్ సూపర్వైజర్ శ్రావణి కుమారి తెలిపారు. పెడన మండలం నందమూరు పంచాయతీ కోటవాని పాలెం అంగన్వాడి కేంద్రంలో మంగళవారం నాడు పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈనెల 1వ తేదీ నుంచి ఈ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈనెలాఖరు వరకు జరగనున్న కార్యక్రమాలను సమగ్ర అభివృద్ధి పథకం ( ఐసిడిఎస్ )ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలు బాలింతలకు పోషకాహారం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కేంద్రం కార్యకర్త నాగమ్మ ఆశ వర్కర్ వీరమ్మ ఏ ఎన్ ఎం ఉమా తదితరులు పాల్గొన్నారు.

## సంగం ఎంపీడీవో కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం




**సంగం, సెప్టెంబర్ 10 (వార్తప్రభ)** శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా సంగం మండలం ఎంపీడీవో కార్యాలయం లో ఎంపిపి పద్మావతమ్మ అధ్యక్షతన ఎంపీడీఓ గోపి సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సర్పంచ్ లు, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలో జరిగిన అభివృద్ధి పై అధికారులు శాఖల వారీగా వివరించారు. పలువురు సర్పంచ్ లు, ఎంపిటిసి లు తమ గ్రామ పరిధి లో ఉన్న సమస్యల గురించి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తామని తెలిపారు. గ్రామాలలో పారిశుధ్యం పై దృష్టి పెట్టాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యం లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు సూచించారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ సోమ్లానాయక్, అన్నీ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కనిగిరి చేరుకున్న ఆర్మీ సైకిల్ యాత్ర

**కనిగిరి, సెప్టెంబర్ 10: వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు కనిగిరి కి చేరుకున్న సైకిల్ యాత్రకు ఘన స్వాగతం పలికారు. టెరిటోరియల్ ఆర్మీ 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భముగా ఆర్మీ సైకిల్ యాత్ర చేపడుతున్నారు. అందులో భాగంగా సైకిల్ యాత్ర కనిగిరి కి చేరుకున్న సందర్భముగా సైకిల్ యాత్ర అమరావతి గ్రౌండ్స్ నుంచి సైకిళ్లపై జాతీయ జెండాలు చేతబట్టి ర్యాలీగా కూటమి శ్రేణులతో కలసి ప్రభుత్వ హైస్కూల్ ప్రాంగణం కు చేరుకున్నారు. చర్చి సెంటర్ నుంచి జూనియర్ కాలేజ్ వరకు విద్యార్థులు 400 అడుగుల భారీ జాతి జెండాతో ఘన స్వాగతం పలికారు. ఇప్పటివరకు కనిగిరి కి సైకిల్ యాత్ర 3269 కిలోమీటర్లు సాగింది. మొత్తం యాత్ర 5500 కిలోమీటర్లు చేపట్టనున్నారు. సైకిల్ యాత్రను కాశ్మీర్ లోని సియాచిన్ నుంచి అండమాన్ నికోబార్ దీవుల్లోని ఇందిరా పాయింట్ వరకు చేపట్టనున్నారు. ఈ యాత్రలో మేజర్లు, సిపాయిలు, సీఐ, ఎస్సై, ఎన్ సి సి స్టూడెంట్స్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.





# ఉల్లిపాయను ఇలా నానబెట్టి తింటే మధుమేహానికి దివ్యౌషధం..! బ్లడ్ షుగర్ కంట్రోల్



దయాబెటిక్ వ్యాధిగ్రస్తుల్లో ఆహారం కొంచెం ఎక్కువైనా తక్కువైనా షుగర్ హెచ్చుతగ్గులకు లోనవుతుంది. అందుకే మధుమేహం బాధితులు ఏది తినాలన్న ఆలోచించాల్సి ఉంటుంది. శాశ్వతంగా వదిలించుకోలేని షుగర్ వ్యాధిని, వైద్యులు సూచించిన మేరకు మందులు వాడుతూనే.. శారీరక శ్రమ, కొన్ని కూరగాయలు తీసుకోవడం ద్వారా షుగర్ అదుపులో ఉంటుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఉల్లిపాయ ఒక వరంలాంటిది అంటున్నారు ఆరోగ్య నిపుణులు. రక్తంలో చక్కెరను నియంత్రించడానికి ఉల్లిపాయలు సులభమైన మార్గంగా సూచిస్తున్నారు. అదేలాగో ఇక్కడ తెలుసుకుందాం.. ఇలా ఉల్లిపాయపై నిమ్మరసం పిండుకొని తినడం వల్ల.... మీరు ఊహించని ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు పోషకాహార నిపుణులు. ఉల్లిపాయను నిమ్మరసంలో నానబెట్టి తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా అదుపులోకి వస్తాయి. ఉల్లిపాయ, నిమ్మరసం రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడుతుంది. షుగర్ బాధితులు పచ్చి ఉల్లిపాయలు తరచూగా తినడం అలవాటు చేసుకోవాలి. ప్రతిరోజూ సలాడ్‌లో పచ్చి ఉల్లిపాయను తీసుకుని, అందులో నిమ్మరసం పిండుకొని తింటే మంచి ఫలితం ఉంటుంది. దయాబెటిక్ రోగులలో రక్తంలో చక్కెరను నియంత్రించడానికి నిమ్మరసంలో నానబెట్టిన ఉల్లిపాయ ఒక ప్రభావవంతమైన మార్గం. నిపుణుల అభిప్రాయం ప్రకారం,..నిమ్మరసంతో పచ్చి ఉల్లిపాయ తినడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. దీన్ని బెస్ట్ స్టార్టర్‌గా చెబుతారు. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇందులో అనేక పోషకాలు ఉన్నాయి. ఉల్లిపాయ సలాడ్, చట్నీ, వెజిటబుల్ గ్రేవీ వంటి ఏ రూపంలోనైనా తినవచ్చు. ఇది ఆరోగ్యానికి ప్రయోజనం చేకూరుస్తుంది. ఉల్లిపాయల్లో క్రోమియం, సల్ఫర్ ఉంటాయి. ఇది రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడుతుంది. నిమ్మరసంలో విటమిన్ సి, విటమిన్ ఎ పుష్కలంగా ఉంటాయి. ఇందులోని యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ కల్పిస్తాయి. ప్యాంక్రియాస్‌లో ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచడంలో పచ్చి ఉల్లిపాయలు సహకరిస్తాయి. దీన్ని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి అదుపులోకి వస్తుంది. నిమ్మరసంలో నానబెట్టిన ఉల్లిపాయ రసాన్ని తింటే షుగర్ లెవెల్ వెంటనే తగ్గుతుంది.

# తొక్క అంత డేంజరా..? పిల్లలు, వృద్ధులు బాదంను పొట్టుతో ఎందుకు తినకూడదు.. ఒకవేళ తింటే..



పిల్లలు లేదా పెద్దలు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరికీ బాదం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీన్ని తినడం వల్ల మెదడు మెరుగై జ్ఞాపకశక్తికి పదును పెడుతుంది. బాదం పప్పులు వేడి స్వభావాన్ని కలిగి ఉంటాయి. అందుకే చలికాలం, వర్షాకాలంలో నేరుగా తింటారు. అయితే వేసవిలో వాటిని రాత్రి నానబెట్టి ఉదయం తినడం మంచిది. అయితే.. బాదంపప్పులో ప్రొటీన్లు, కాల్షియం, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, ఐరన్, జింక్, విటమిన్ ఇ, మినరల్స్ పుష్కలంగా ఉన్నాయి. దీని తొక్కలలో అనేక పోషకాలు కూడా ఉన్నాయి. ఇవి శరీరానికి మేలు చేస్తాయి. అయితే.. చాలా మంది బాదం పప్పులను తొక్క తీసి, తిని.. తొక్కను పారేస్తారు. బాదం పప్పులను తొక్కాతో తినొచ్చా..? తినకూడదా అనే విషయాల గురించి తరచూ సందేహం వ్యక్తమవుతుంది.. వాస్తవానికి బాదం తొక్కలో కూడా అనే పోషకాలు ఉంటాయి. ఇది తినడం మంచిదే.. కానీ కొందరికీ మాత్రం మంచిది కాదంటున్నారు. నిపుణుల ప్రకారం.. పిల్లలు, వృద్ధులు బాదం తొక్కలను తినకూడదు.. పిల్లలు, వృద్ధులు బాదం తొక్క ( బాదం పీల్స్) ఎందుకు తినకూడదో ఇప్పుడు తెలుసుకోండి.. బాదం తొక్క కూడా పోషకాల నిధి అని డైటీషియన్లు చెబుతున్నారు. ఇందులో అనేక యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, ఫైబర్ ఉంటాయి. జుట్టు, చర్మానికి పోషణ లభిస్తుంది. అటువంటి పరిస్థితిలో, బాదం తొక్క కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. బాదంను తొక్కలతో తినొచ్చా? బాదంపప్పును పొట్టుతో లేదా లేకుండా ఎలా తినాలి..? అనే ప్రశ్న తరచుగా ప్రజల మనస్సులో తలెత్తుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, నానబెట్టిన బాదంపప్పులను ఎప్పుడూ వాటి తొక్కలను తొలగించిన తర్వాత తినాలని చాలా పాత అధ్యయనాలలో వివరించారు.. ఎందుకంటే నీటిలో నానబెట్టిన తర్వాత, బాదం తొక్కలలో టానిన్ అనే పదార్థం చేరుతుంది. దానిని తీసివేసినప్పుడు, బాదం 100% శక్తి శరీరానికి తిరిగి వస్తుంది. కానీ పోషకాహారం, శాస్త్రీయ ప్రాతిపదికన, బాదం తొక్క కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటుందని తాజా అధ్యయనంలో తేలింది. దానిని తొలగించకుండా తింటే శరీరం అనేక ప్రయోజనాలను పొందుతుంది. దీంతో శరీరానికి పీచు, విటమిన్ ఇ అందుతాయి. అయితే వయసు, పరిస్థితులను బట్టి బాదంపప్పును ఒలిచి లేదా పొట్టు తీసి తినాలని నిపుణులు చెబుతున్నారు. బాదం తొక్క పిల్లలకు %-% వృద్ధులకు ఎందుకు హానికరం? ఎవరైనా జీర్ణక్రియకు సంబంధించిన సమస్యలను కలిగి ఉంటే బాదంను తొక్కతో తినకూడదు.. అలాంటి వారి జీర్ణవ్యవస్థ చాలా పదార్థాలను సరిగ్గా జీర్ణం చేసుకోలేకపోతుందని ఇటీవలి కొన్ని అధ్యయనాలు చూపిస్తున్నాయి. చాలా మంది వృద్ధులకు, పిల్లలకు సరైన జీర్ణక్రియ ఉండదు. అటువంటి పరిస్థితిలో వారు ఎల్లప్పుడూ బాదంపప్పును పొట్టు తీసిన తర్వాత తినాలి.. తద్వారా వారి శరీరానికి తగిన పోషకాహారం లభిస్తుంది. బాదంపప్పును పొట్టుతో కలిపి తింటే జీర్ణం కావడంలో ఇబ్బంది ఉంటుంది. జీర్ణక్రియ సమస్య లేకుంటే బాదంపప్పును పొట్టు తీయకుండా తినవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# 60వ అంతస్తులో అపార్ట్‌మెంట్.. రూ.115 కోట్లు



ముంబై అత్యంత ఖరీదైన ప్రాపర్టీలకు చిరునామా మారింది. బీజింగ్‌ను అధిగమించి ఆసియా కొత్త బిలియనీర్ హబ్‌గా అవతరించిన ఈ మహానగరం సెలబ్రిటీలు, బిజినెస్ లీడర్లు, స్టాక్ వ్యాపారులు, చలనచిత్ర ప్రముఖులతో సహా అత్యంత సంపన్నులను ఆకర్షిస్తోంది. అనేక మంది ఇక్కడ ప్రాపర్టీలను కొనుగోలు చేస్తున్నారు. తాజాగా ఎబ్కో ప్రైవేట్ లిమిటెడ్ టెక్నికల్ డైరెక్టర్ అయిన యాష్లే నాగ్‌పాల్, ఆయన భార్య బియాంకా నాగ్‌పాల్ ముంబైలోని వర్లీ పరిసరాల్లో 7,139 చదరపు అడుగుల విస్తీర్ణంలో విలాసవంతమైన అపార్ట్‌మెంట్‌ను రూ.115 కోట్లకు కొనుగోలు చేశారు. ఒబెరాయ్ రియాల్టీకి చెందిన ఎలైట్ త్రీ సిక్స్టీ వెస్ట్ ప్రాజెక్ట్‌లోని 60వ అంతస్తులో ఉన్న ఫ్లాట్ కోసం వారు చదరపు అడుగుకు దాదాపు రూ. 1.62 లక్షలు చొప్పున చెల్లించారు. ఒబెరాయ్ త్రీ సిక్స్టీ వెస్ట్ అనేది రెండు టవర్‌లను కలిగి ఉన్న ప్రసిద్ధ రెసిడెన్షియల్ ప్రాజెక్ట్. ఒక దాంట్లో రిట్జ్-కార్ల్టన్ హోటల్, మరొకదాంట్లో ప్రీమియం అపార్ట్‌మెంట్‌లు ఉన్నాయి. ఈ ఎత్తైన భారీ రెసిడెన్షియల్ టవర్‌లో 4, 5-బెడ్‌రూమ్ అపార్ట్‌మెంట్‌లు, డ్యూప్లెక్స్‌లు, పెంట్‌హౌస్‌లు ఉన్నాయి. ఒక్కో ఫ్లాట్‌కు ఐదు ప్రత్యేక పార్కింగ్ స్థలాలు, 164 చదరపు అడుగుల అదనపు స్థలం ఉన్నాయి. ఇది హై-ప్రొఫైల్ వ్యక్తులకు, ముఖ్యంగా బాలీవుడ్ తారలు, వ్యాపారవేత్తలకు నివాసంగా మారింది. బాలీవుడ్ నటులు షాహిద్ కపూర్, అభిషేక్ బచ్చన్, డి'మార్ట్ వ్యవస్థాపకుడు రాధాకృష్ణ దమానీ, ఎవరెస్ట్ మసాలా ప్రమోటర్ వాడిలాల్ భాయ్ షాతో పాటు మరికొందరికి సముద్ర తీరానికి సమీపంలో ఉన్న ఈ విలాసవంతమైన అపార్ట్‌మెంట్లు ఉన్నాయి

# 66 కిలోల బంగారు గణపతి.. ఏకంగా రూ.400 కోట్ల బీమా



వినాయక చవితి ఉత్సవాలు దేశవ్యాప్తంగా ఘనంగా షురూ అయ్యాయి. బొజ్జ గణపయ్య కోసం ఊరూరా, వాడవాడలా అందమైన మండపాలను ఏర్పాటు చేశారు. వివిధ రూపాల్లో లంబోదరుడి ప్రతిమలతో ప్రతి వీధి కళకళలాడుతోంది. వినాయక వేడుకల్లో ముంబయిలోని ప్రముఖ జీఎస్‌బీ సేవా మండల్ వారి మహాగణపతి ప్రతీఏటా ప్రత్యేకంగా నిలుస్తున్నది. దేశంలోనే సంపన్న వినాయకుడిగా పేరొందిన ఈ విఘ్నేశ్వరుడి వేడుకలకు ఈ ఏడాది ఏకంగా 400 కోట్ల రూపాయలతో బీమా చేయించారట. ఇక్కడి విగ్రహాన్ని భారీఎత్తున బంగారం, వెండి ఆభరణాలతో అలంకరించడమే ఇందుక్కారణం. ముంబయి శివారులోని మతుంగా ప్రాంతంలో గత ఏడు దశాబ్దాలుగా జీఎస్‌బీ సేవామండల్ వినాయక చవితి వేడుకలను ప్రత్యేకంగా నిర్వహిస్తోంది. ఈసారి 70వ వార్షికోత్సవం జరుపుకొంటోంది. ఈ మండపంలోని గణపయ్య విగ్రహాన్ని ఏకంగా 66 కిలోల బంగారం, 325 కిలోల వెండి ఆభరణాలతో అలంకరించారు. దీంతో ముందుజాగ్రత్తగా ఈ వేడుకలకు 400.58 కోట్ల రూపాయలతో బీమా చేయించినట్లు నిర్వాహకులు వెల్లడించారు. సెప్టెంబరు 11 వరకు ఐదు రోజుల పాటు ఈ వేడుకలను నిర్వహించనున్నారు.

# ఇంట్లో తమలపాకు మొక్క పెడితే ఏం జరుగుతుంది.. ఏ దిక్కులో ఉంచాలి?



తమలపాకు గురించి ప్రత్యేకంగా పరిచయాలు అవసరం లేదు. వీటి గురించి అందరికీ తెలుసు. తమల పాకులు లేనిదే వ్రతాలు, పూజలు పూర్తి కావు. అలాగే తమలపాకు లేనిదే తాంబూలం కూడా ఇవ్వరు. ఆధ్యాత్మికంగానే కాకుండా.. ఆరోగ్య పరంగా కూడా తమలపాకుతో చాలా రకాల ఉపయోగాలు ఉన్నాయి. తమలపాకు తినడం వల్ల ఎన్నో దీర్ఘకాలిక వ్యాధుల నుంచి ఉపశమనం పొందవచ్చు. చాలా మంది ఇప్పుడు తమలపాకుల మొక్కలను ఇంట్లో కూడా పెంచుకుంటున్నారు. అయితే వాస్తు ప్రకారం చూస్తే.. కొన్ని రకాల మొక్కలను ఇంట్లో అస్సలు పెంచకూడదు. ఇలా పెంచడం వల్ల అనేక ఇబ్బందులను ఎదుర్కొనాల్సి ఉంటుంది. అలాగే వాస్తు ప్రకారం కొన్ని మొక్కల్ని పెంచడం వల్ల ధన లాభం కూడా కలుగుతుంది. మరి తమలపాకు మొక్కను ఇంట్లో పెంచుకోవడం వల్ల ఎలాంటి లాభాలు ఉంటాయి? అసలు ఈ మొక్కను ఇంట్లో పెంచుకోవచ్చా? పెంచుకుంటే ఏ దిక్కులో ఉంచాలో ఇప్పుడు తెలుసుకుందాం. డబ్బుకు లోటు ఉండదు.. తమలపాకు మొక్కను నాగవల్లి అని కూడా పిలుస్తారు. హిందూ సంప్రదాయాల ప్రకారం ఈ మొక్కకు ఎంతో విశిష్టత ఉంది. ఆయుర్వేదంలో కూడా తమల పాకును పలు వ్యాధులను తగ్గించడంలో ఔషధంగా ఉపయోగిస్తారు. అయితే ఏ ఇంట్లో తమలపాకు చెట్టు ఉంటుందో.. ఆ ఇంట్లో శనీశ్వరుడు ఉండడు అనే నానుడు ఉంది. తమలపాకు మొక్క ఇంట్లో ఉంటే ఆర్థిక కష్టాలు కూడా ఉండవని, ఇంట్లో డబ్బుకు లోటు ఉందని చెబుతారు. సరిగ్గా కలిసి వస్తే పట్టిందల్లా బంగారం అని అంటారు. లక్ష్మీ దేవి అనుగ్రహం కలుగుతుంది.. తమలపాకు తీగ ఇంట్లో ఉండటం వల్ల సాక్షాత్తూ లక్ష్మీదేవి, ఆంజనేయ స్వామి ఇంట్లో ఉన్నట్టే అంట. ఈ మొక్క ఏపుగా చక్కగా పెరిగితే.. అప్పుల బాధలు ఉండవని కూడా చెబుతారు. అంతే కాకుండా బుధ గ్రహం అనుకూలాం కూడా కలుగుతుందని చెబుతారు. తూర్పు వైపు ఉంచాలి.. ఈ మొక్క బాగా పెరగాలంటే.. సూర్య రశ్మి బాగా తగిలే చోట పెట్టాలి. అలాగని మరీ ఎండలో పెడితే మొక్క మాడిపోతుంది. గట్టి ఎండ తగలని చోటులో ఉంచండి. అలాగే ఈ మొక్కను తూర్పు వైపు ఉంచితే చాలా మంచిదట. కాబట్టి తమలపాకు మొక్కను ఎలాంటి డౌట్ లేకుండా ఇంట్లో పెంచుకోవడం వల్ల మంచిదే.

# పింక్ బ్యూటీలో శామా మెరుపు మురిపం!

బాలీవుడ్ హాట్ బ్యూటీ శామా సికిందర్ ఇన్ న్ స్టా యాక్టివిటీ గురించి చెప్పాల్సిన పనిలేదు. నిత్యం డిజైనర్ దుస్తుల్లో శామా సెగలు నెట్టింట చర్చకొస్తుంటాయి. ఎలివేషన్ లో తనదైన మార్క్ తప్పనిసరి ఎన్నోసార్లు ప్రూవ్ చేసింది. హీటెక్కించే ఛ‌ూటు ఫోజులతోకుర్రకారుని అలరించడం అమ్మడి ప్రత్యేకత. డిజైనర్ దుస్తులేసినా.. సంప్రదాయ దుస్తులైనా షామా అందానికి కుర్రాళ్లంతా ఫిదా అవ్వాల్సిందే. మార్కెట్ లో పోటీని తట్టుకుని నిలవాలంటే? ఆ మాత్రం తప్పదంటూ ముందుకు సాగిపోతుంది. : యాటిట్యూడ్ స్టార్ సినిమా ఛాన్సులు తగ్గినా ఇంకా మీడియాలో ఫాంలో కనిపిస్తుందంటే? కారణం ఈ రకమైన ఎలి వేషన్లు అనడంలో ఎలాంటి సందేహం లేదు. తాజాగా అమ్మడు గులాబీ వర్ణం టైట్ ఫిట్ దుస్తుల్లో సెగలు పుట్టిస్తోన్న వైనానికి ఫిదా అవ్వాల్సిందే. పింక్ దుస్తులపై మ్యాచింగ్ యాక్సరసీస్..అమ్మడి అలంకరణ ప్రతీది శామిని మరింత అందంగా తీర్చిదిద్దాయి. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది. ఈ ఫోటో పై ఇంట్రెస్టింగ్ కామెంట్ కూడా వదిలింది. మీరు నన్ను చూస్తున్నారా? లేదా? నేను మీ ద్వారా చూస్తున్నానా! అంట చమత్కరించింది. మరి ఎవరు ఎవరి ద్వారా చూస్తున్నారా? కుర్రాళ్లంతా కామెంట్ బాక్స్ లో చెప్పాల్సిన సమయం వచ్చే సింది. ఎలాంటి కామెంట్లు వస్తాయో చూద్దాం. కానీ శామా అందానికి కుర్రాళ్లంతా ఫిదా అవుతున్నారు. తమదైన శైలిలో ప్రపోజల్స్ గుప్పిస్తున్నారు. ఇక షామా కెరీర్ సంగతి చూస్తే ప్రేమ్ అగాన్ సినిమాతో బాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చింది.



# 'పుష్ప 2' కోసం అందాల యానిమల్...!

అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న పుష్ప 2 పై అంచనాలు ఆకాశాన్ని తాకేలా పెరుగుతూనే ఉన్నాయి. పుష్ప 1 భారీ విజయాన్ని సొంతం చేసుకోవడంతో పాటు రికార్డ్ స్థాయి వసూళ్లు నమోదు చేసిన నేపథ్యంలో పుష్ప 2 అంతకు మించి అనే స్థాయిలో రూపొందుతోంది. ఫ్యాన్స్ తో పాటు ఇండస్ట్రీ వర్గాల వారు పుష్ప 2 వెయ్యి కోట్ల క్లబ్ లో చేరే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా దర్శకుడు సుకుమార్ కాస్త ఎక్కువ సమయం తీసుకుని పుష్ప 2 ను రూపొందిస్తున్న విషయం తెల్సిందే. పుష్ప 1 లో టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ఊ అంటావా.. అంటూ ఐటెం సాంగ్ ను చేసిన విషయం తెల్సిందే. ఆ పాట కేవలం తెలుగులో మాత్రమే కాకుండా మొత్తం పాన్ ఇండియాలో ట్రెండ్ అయింది. ఆ పాటకు దక్కిన స్పందన వల్ల సినిమా స్థాయి మరింత పెరిగింది, వసూళ్లు కూడా అంతకు మించి అన్నట్లుగా నమోదు అయ్యాయి అనేది కొందరి అభిప్రాయం. ఊ అంటావా... పాటకు ఏమాత్రం తగ్గకుండా పుష్ప 2 ఐటెం సాంగ్ ను ప్లాన్ చేయాల్సిన బాధ్యత సుకుమార్ పై ఉంది. మళ్లీ సమంతతో చేయించాలని చాలా మంది కోరుకున్నా బాలీవుడ్ స్టార్ తో ఐటెం సాంగ్ చేయించబోతున్నారనే వార్తలు వస్తున్నాయి. పుష్ప 2 ఐటెం సాంగ్ ఇప్పటి వరకు షూట్ జరగలేదు. చివరకు షూట్ చేయబోతున్న ఆ పాట లో నటించబోతున్న హీరోయిన్ గురించి గత కొన్ని నెలలుగా పుకార్ల మీద పుకార్లు వస్తూనే ఉన్నాయి. బాలీవుడ్ కు చెందిన పలువురు హీరోయిన్స్ పేర్లను పరిశీలించిన మేకర్స్ చివరకు యానిమల్ బ్యూటీ తృప్తి దిమ్రి పేరును ఖరారు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. నిన్న మొన్నటి వరకు జాన్వీ కపూర్ తో ఐటం సాంగ్ చేయించబోతున్నారు అంటూ ప్రచారం జరిగింది. ఎన్టీఆర్, రామ్ చరణ్ లతో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్న జాన్వీ కపూర్ ప్రస్తుతానికి ఐటం సాంగ్ చేసేందుకు నో చెప్పినట్లుగా సమాచారం అందుతోంది. యాటిట్యూడ్ స్టార్ జాన్వీ కపూర్ నో చెప్పడంతో యానిమల్ సినిమాలో తన అందాలతో మెప్పించి, రణబీర్ కపూర్ తో రొమాంటిక్ సన్నివేశాల్లో రెచ్చి పోయిన తృప్తి దిమ్రి తో ఐటెం సాంగ్ చేయించడం ద్వారా బాలీవుడ్ లో కూడా పుష్ప 2 వెయిట్ మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని చిత్ర యూనిట్ సభ్యులు భావిస్తున్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ కు 5,116/- రూపాయలు అందజేత



**నందిగామ సెప్టెంబర్ 10 (వార్త ప్రభ):–** ముఖ్యమంత్రి సహాయ నిధికి ఎన్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సొసైటీ,నందిగామ సభ్యులు స్థానిక శాసనసభ్యులు తంగిరాల సౌమ్యకు 5116/రు..చెక్కును అందజేశారు. ట్రస్టు సభ్యులను ఎమ్మెల్యే సౌమ్య అభినందించారు. ఈ సందర్భంగా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రకాష్ నందిరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో కనివిని ఎరుగని రీతిలో వరదలకు నష్టపోయిన ప్రజలకు చేయూతగా ఉడుతా భక్తిగా తమ వంతు సహకారం అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఆర్ చారిటబుల్ సొసైటీ నందిగామ కార్యదర్శి రాజా హనుమంతరావు, ట్రెజరర్ కల్పన నందిరాజు లక్ష్మీ, మూర్తి, మేఘన, మిన్నేకంటి సాంబశివరావు, సుబ్రహ్మణ్యం, భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తొర్లికొండ సీతారామయ్య, గింజుపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రుల సందర్భంగా పటిష్ట భద్రత

జియో టాకింగుతో పర్యవేక్షణ

ఉత్సవాలను గొడవలు, ప్రమాదాలు జరగకుండా నిర్వహించుకోవాలి

– రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఏం.శ్రీనివాస్

**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 10 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలలో గణేష్ నవరాత్రుల సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం. శ్రీనివాస్ తెలిపారు. సిపి ఆదేశాల మేరకు రెండు జిల్లాలలోని పోలీస్ అధికారులు గణేష్ మండపాల వద్దకు వెళ్లి నిర్వాహకులతో మాట్లాడుతూ పలు సూచనలను చేస్తున్నారు. జియో ట్యాగింగ్ ద్వారా పర్యవేక్షణ, ప్రతిష్ట భద్రత కల్పిస్తున్నట్లు తెలిపారు. భక్తులు, నిర్వాహకులు శాంతియుత వాతావరణంలో ఎలాంటి గొడవలు, ప్రమాదాలు జరగకుండా అని భద్రత చర్యలు తీసుకోవాలి అని సూచించారు. పెట్రో కార్, బ్లూ కోట్ సిబ్బంది, అధికారులు 24/7 పెట్రోలింగ్ నిర్వహిస్తారని తెలిపారు.



# అప్రమత్తంగా ఉండండి..

ఇంజినీరింగ్ అధికారులతో సమావేశమైన కమిషనర్ భావన

**కాకినాడ సెప్టెంబర్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి)**వరదనీటి ఉధృతిని అంచనా



వేస్తూ.. ఇంజినీరింగ్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్ భావన సూచించారు. భారీ వర్షాలతో గాడేరు,బిక్కవోలు డ్రెయిన్లు,కాలువల్లో వరద నీరు పోటెత్తే సూచనలు ఉన్న నేపథ్యంలో పలు ప్రాంతాల్లో వరదనీటి ప్రవాహాన్ని కమిషనర్ ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు.నగరానికి అనుసంధానంగా సర్పవరం భావన్నారాయణ స్వామి గుడి వద్ద,జన చైతన్య నగర్ బ్రిడ్జి, ప్రతాప్‌నగర్ గాడేరు డ్రెయిన్ పాయింట్లతో పాటు తూర్పు ఏలేరు డ్రెయిన్, బిక్కవోలు డ్రెయిన్లను పరిశీలించారు. వరదనీటి ప్రభావం కాకినాడ నగరానికి లేకుండా చూడాలని నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. అలాగే డ్రెయిన్లలో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చూడాలని ఆదేశించారు. ఇంజినీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ.. డ్రెయిన్లలో వరదనీటిని అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.కమిషనర్ వెంట ఎస్ఈ సత్యకుమారి,ఎంహెచ్ఓ పృథ్వీచరణ్ తదితర అధికారులు ఉన్నారు.

# మంత్రి పొంగులేటి కి పీఏసీ చైర్మన్ గాంధీ చిరు సత్కారం

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 10 (వార్తాప్రభ):**ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ (పి.ఏ.సీ) గా నియమితులైన శుభసందర్భంగా రెవెన్యూ, గృహనిర్మాణం మరియు సమాచారం శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని మంగళవారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలవతో పి.ఏ.సీ చైర్మన్,ఎమ్మెల్యే, ఆరెకపూడి గాంధీ సత్కరించారు.ఈ సందర్భంగా మంత్రి గాంధీని అభినందించారు.కొత్త బాధ్యతలు విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,రఘునాథ్ రెడ్డి,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,రఘునాథ్ యాదవ్,పృథ్వి గాంధీ తదితరులు పాల్గొన్నారు.



# వరదల దాటికి ప్రతి ఇంటిలోనూ కొన్ని లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగింది

- ప్రభుత్వం పూర్తి భాద్యత వహించి ప్రజలకు నష్ట పరిహారం చెల్లించాలి
- మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విద్యార్థుల సర్టిఫికెట్లు, పుస్తకాలు పూర్తిగా వరద నీటికి తడిసిపోయాయి, విద్యార్థులకు పుస్తకాలు, మరియు సర్టిఫికెట్లు మరల జారీ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. నిత్యావసర సరుకుల కోసం ప్రజలు రోడ్ ల మీద పడిగాపులు కాస్తు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారు, ప్రభుత్వం నిత్యావసర సరుకులను ఇంటివద్దకు అందించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు కోరారు.వరద ముంపుకు గురైన ప్రాంతాలలో శానిటేషన్ చేయడంలో అధికారులు, ప్రభుత్వం పూర్తి వైఫల్యం చెందిందని ఆయన ఆరోపించారు.నగర కమిషనర్ ధ్యాన చంద్ర తో ఫోన్ లో మాట్లాడి ఇప్పటికి రోడ్ల మీద, ఇళ్లలోనూ వరద నీళ్లు నిలిచిపోయాయని, వెంటనే మోటార్లు ఏర్పాటు చేసి లోతట్టు ప్రాంతం లో నిలిచిన పోయిన నీళ్లను తొలగించాలని ప్రజలకు విషజ్వరాలు, అంటురోగాలు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవలని, సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. స్థానిక 43వ డివిజన్ ఊర్మిళ నగర్ ప్రాంతంలో మంగళవారం మాజీ మంత్రి విజయవాడ పశ్చిమ ఎన్టీఆర్ జిల్లా వైసిపి అధ్యక్షులు వెలంపల్లి శ్రీనివాసరావు, స్థానిక డివిజన్ కార్పొరేటర్ బాపతి కోటి రెడ్డి, శాసన మండలి సభ్యులు ఎమ్ డి రుహుల్లా తో కలిసి వరద ముంపుకు గురైన ప్రాంతంలో పర్యటిస్తు ప్రజల యోగ క్షేమాల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు.

# జీవో నెంబర్ 115 రద్దు చేయాలి

–జీజీహెచ్ కాంట్రాక్ట్ నర్సింగ్ స్టార్ నిరసన ప్రదర్శన



**కాకినాడ సెప్టెంబర్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి)**ఎఎన్ఎం నుండి జిఎన్ఎం ఇంటెన్సిఫైడ్ వారికి స్టాఫ్ నర్స్ ఉద్యోగాలను ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ కాకినాడ జిజిహెచ్ లో మంగళవారం నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా నర్సింగ్ స్ట్రగుల్ కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు చిన్నారి మాట్లాడుతూ ప్రస్తుతం జీవో నెంబర్ 115 విడుదల చేసి ఇంటెన్సిఫైడ్ శిక్షణ తీసుకున్న వారిని స్టాఫ్ నర్స్ ఉద్యోగాలకు ఇవ్వడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తూ అత్యవసర విధులు కొనసాగిస్తూ దశలవారీగా నిరసనకు చేపట్టడం జరుగుతుందని అన్నారు.రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కాకినాడ జీజీహెచ్ లో ఈ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.దీంట్లో భాగంగా అత్యవసర అత్యవసర విధులు ఒక గంట పాటు విధులు బహిష్కరించి నిరసన చేపట్టామని, అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నుండి జీవో నెంబర్ 115 రద్దు పై ఎటువంటి నిర్ణయం రాకపోవడంతో ఆందోళన మరింత ఉధృతంగా కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా జీవో నెంబర్ 115 రద్దు చేయాలి కాంట్రాక్ట్ నర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి అంటూ నినాదాలు చేశారు.మంగళవారం నుండి గురువారం వరకు విధులు కొనసాగిస్తూనే డ్యూటీలో లేని వారితో రిలే దీక్షలు కొనసాగుతాయన్నారు అలాగే 13వ తారీకు నుండి 16 తారీకు వరకు అత్యవసర అత్యవసర విధులు మినహాయించి ఓపి విధులు సాధారణ వార్డు విధులు బహిష్కరణ చేసి రిలే దీక్షలో పాల్గొనాలని 17వ తేదీ తో పాటు అత్యవసర విధులు రెండు గంటలపాటు బహిష్కరించడం 18వ తారీకు రాష్ట్రవ్యాప్తంగా సాధారణ విధులతో పాటు అత్యవసర విధులు కూడా బహిష్కరించి నిరవధిక దీక్షలో పాల్గొనడం జరుగుతుందన్నారు. దీనిపై దీనిపై ప్రభుత్వం ఉన్నతాధికారులు స్పందించి జీవో నెంబర్ 115 రద్దు చేయాలి లేనిపక్షంలో భవిష్యత్తులో జరిగే పరిణామాలకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అధికారులు బాధ్యత తీసుకోవాలని ఈ కార్యక్రమంలో ఎన్జీవో నాయకులు భారతి, ప్రమోద, గౌరీశ్వరి , శాంతి, వెంకటలక్ష్మి,తేజశ్రీ ,సృజన అధిక సంఖ్యలో స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.

# న్యాయవాదిపై దాడికి పాల్పడిన వ్యక్తులను అరెస్టు చేయండి

వీరబాబుకు మద్దతుగా విధులను బహిష్కరించిన నందిగామ బార్ సభ్యులు



**నందిగామ సెప్టెంబరు 10 (వార్త ప్రభ):–** బార్ కౌన్సిల్ సభ్యుడైన యరగని వీరబాబు పై దాడికి పాల్పడిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నందిగామ బార్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం స్థానిక గాంధీ సెంటర్లో నిరసన తెలియజేశారు.దాడికి గాయపడిన న్యాయవాది వీరబాబు కు మద్దతుగా బార్ సభ్యులు ఈరోజు తమ విధులను బహిష్కరించారు. మండల పరిధిలోని కొత్త బెల్లంకొండ వారి పాలెం గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా వీరబాబు పై ఇంటిలోకి ప్రవేశించి అసభ్య పదజాలంలో దూషించడమే కాకుండా తీవ్రంగా గాయపరిచి భయభ్రాంతికి గురి చేయడం జరిగిందనీ ఈ సందర్భంగా న్యాయవాదులు తెలిపారు. పైశాచికంగా దాడికి పాల్పడిన వ్యక్తులను వెంటనే అదుపులోకి తీసుకోవాలని న్యాయవాదులు డిమాండ్ తో ఆర్డిఓ శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేశారు.

# సానా రాజు కుటుంబాన్ని పరామర్శించిన బత్తిన హరి రామ్



**కృత్తివెన్ను సెప్టెంబర్ 10 (వార్తాప్రభ)** కృత్తి వెన్ను: ఇటీవల కరెంట్ షాక్ నాకు గురై మరణించిన లక్ష్మీపురం జనసైనికుడు సానా రాజు కుటుంబ సభ్యులను పెడన నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు బత్తిన హరి రామ్ ఈరోజు పరామర్శించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని మరియు సానుభూతిని తెలియజెప్పి వారికి ధైర్యం చెప్పడం జరిగింది. పరామర్శలో భాగంగా కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బత్తిన హరి రామ్ అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి మరియు మండల స్థాయి జనసేన నాయకులు పాల్గొనడం జరిగింది.

# ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం పై వైద్య విద్యార్థులకు అవగాహన సదస్సు



**తిరుపతి : సెప్టెంబర్ 10 (వార్తాప్రభ)** ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారము భువన విజయం ఆడిటోరియం నందు వైద్య విద్యార్థులకు ఎస్వీ వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ పిఏ చంద్రశేఖరన్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య విద్యార్థుల్లో, ప్రజల్లో కలుగుతున్న ఈ ఆత్మహత్యల మీద తీసుకోవలసిన జాగ్రత్తల గురించి , మానసిక ఒత్తిడి గురించి, మానసిక వైద్య నిపుణులతో , వైద్య విద్యార్థులకు అవగాహన కల్పించారు. నేటి నుంచి ప్రతిరోజు ఒక్కొక్క కార్యక్రమాన్ని వారం రోజులు నిర్వహించాలని, అదేవిధంగా వైద్య విద్యార్థులకు ఈ ఆత్మహత్యల నివారాలపైన తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, కొన్ని వ్యాసరచన పోటీలు, క్విజ్ పోటీలు నిర్వహిస్తామని అన్నారు. ఈ విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లయితే కొంతమేరకు ఆత్మహత్యల్ని నివారించవచ్చునని మానసిక వైద్య విభాగ అధిపతి డాక్టర్ మల్లికార్జున్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానసిక విభాగ అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్లు, వైద్య విద్యార్థులు, నర్సింగు మరియు పారామెడికల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి కలెక్టర్ ను కలిసిన యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి



**గిద్దలూరు,సెప్టెంబర్ 10 (వార్తా ప్రభ ప్రతినిధి)** ఉత్తమ టీచర్లను సన్మానించే కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజు తిరుపతి కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లును కలిసిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ బి యస్ నారాయణరెడ్డి కలిశారు. ప్రథమ స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి భారతరత్న ఇవ్వాలనే ప్రచారంలో భాగంగా తిరుపతి కలెక్టర్ డాక్టర్ యస్ వెంకటేశ్వర్లును కలిసి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటం అందించి, ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గిద్దలూరు తాలూకాలోని ఉత్తమ టీచర్ల సత్కారానికి రావాలని కోరారు. నైపుణ్యతతో గౌరవంగా పిల్లలకు దేశభక్తి కలిగి ఉండి విద్యార్థులకు ఉత్తమమైన ఆలోచనతో ఉత్తమంగా పిల్లలకు బోధిస్తూ నా దేశం నా పిల్లలు నా గ్రామం అనే భావం కలిగిన టీచర్లకు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటం అందించి అభినందించే కార్యక్రమానికి రావాలని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించామని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి మునెయ్య పాల్గొన్నారు.

# పీఎం శ్రీ జవహర్ నవోదయలో ఆరోగ్య శిబిరం

అనేక అంశాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**చేజర్ల, సెప్టెంబర్ 10 (వార్తాప్రభ)** జిల్లాలోని మర్రిపాడు మండలం కృష్ణాపురంలో గల పీఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయంలో మంగళవారం ఆరోగ్య శిబిరం నిర్వహించారు. మర్రిపాడు మండల ప్రాథమిక వైద్యశాల అధికారి డాక్టర్ ఏ గోపీనాథ్ కృష్ణాపురం మండల ప్రాథమిక వైద్య శాఖ అధికారి డాక్టర్ వంశీ సంక్రమిత రోగ నివారణ డాక్టర్ భాస్కర్ ల బృందం నిర్వహించిన ఈ ఆరోగ్య శిబిరంలో విద్యార్థులకు అనేక విషయాల పట్ల అవగాహనను కల్పించారు. చేతులను శుభ్రంగా ఎలా ఉంచుకోవాలో పరిశుభ్రత పట్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వ్యక్తి సమగ్ర ఎదుగుదలకు ఎలాంటి సమతుల్య ఆహారాన్ని తీసుకోవాలి అనే మొదలగు అంశాలపై అవగాహన సదస్సును నిర్వహిస్తూ హ్యాండ్ వాష్ కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులకు తెలియజేశారు. అలాగే ప్రస్తుత వర్షాకాల సమయంలో అధికంగా వ్యాపించే సంక్రమిత రోగాలు ఇతరులకు ఎలా వ్యాపిస్తాయి వాటిని దగ్గరకు రానీకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు. విద్యార్థులు అడిగిన అనేక సందేహాలను ప్రస్తుత సమాజంలో ఉన్న అనేక అపోహాలను వైద్యుల బృందం తొలగించారు.జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ ఇంచార్జి పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ ఆరోగ్య శిబిరం విద్యార్థులకు విద్యాలయ సిబ్బందికి ఎంతో ఉపయోగ పడుతుందని తెలియజేస్తూ వైద్యుల బృందానికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ ఆరోగ్య శిబిరంలో విద్యాలయ స్టాఫ్ నర్స్ ఇసాబెల్లా బెంజిమాన్ మరియు విద్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# పంట నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుంది...

చింతలవల్లి వద్ద సంధ్యవాగు ఉధృతికి కొట్టుకు పోయిన ఆర్ అండ్ బి రోడ్డును పరిశీలించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధి

**ఏలూరు/ముసునూరు,సెప్టెంబర్ 10 (వార్తాప్రభ)** ముసునూరు మండలం చెక్కపల్లి వెళ్లే రహదారి చింతలవల్లి వద్ద సంధ్యవాగు ఉధృతికి కొట్టుకు పోవడంతో తాత్కాలిక వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి చెప్పారు. మంగళవారం ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న గోగులంపాడు నుంచి చెక్కపల్లి వెళ్లే



రహదారి వంతెనను రాష్ట్రమంత్రి కొలుసు పార్ధసారధి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం తాత్కాలిక నిర్మాణం పనులు చేపట్టేందుకు పైపులుకూడా తీసుకురావడం జరిగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులు వచ్చిన వెంటనే శాశ్వత నిర్మాణ కార్యక్రమం చేయడం జరుగుతుందన్నారు. గ్రామంలో కొన్నిచోట్ల డ్రైనేజి సమస్య కనబడిందని పెద్ద వర్షాలు కురవడంతో డ్రైనేజి వ్యవస్థ సరిగ్గా లేని కారణంగా ఇబ్బందులు చోటుచేసుకున్నాయన్నారు. అవసరమైన చోట వెంటనే డ్రైన్లు, కల్వర్టులు నిర్మించడం జరుగుతుందన్నారు.. వర్షాలు మూలంగా చాలా చోట్ల రహదారులు దెబ్బతిన్నాయన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ ఎక్కువగా దెబ్బతిన్నాయో అక్కడ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కొన్ని పంటలు మినుము, పత్తి, పూర్తిగా దెబ్బతిన్నాయని అక్కడక్కడా ఇళ్లు కూడా దెబ్బతిన్నాయన్నారు. తప్పకుండా నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం తరపున నష్టపరిహారం అందేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అధికారులు న్యాయబద్ధంగా రైతు నష్టపోయిన ప్రతి సెంటు భూమి వివరాలతో సమగ్ర నివేదిక తయారు చేయాలన్నారు. దెబ్బతిన్న రహదారులకు తాత్కాలిక మరామ్మత్తులు చేపట్టి రవాణా సౌకర్యానికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. వీరి వెంట తహశీల్దారు రాజ్ కుమార్, ఆర్ అండ్ బి డిఇ బాబూరావు, ఎఇ అశోక్ బాబు, ఇఓఆర్డి ఎస్ శ్రీనివాసరావు, పలువురు మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188